




www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 17 జూన్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 88 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## త్యాగనిరతికి ప్రతీకగా బక్రీద్ : కేసీఆర్



# రుణమాఫీ కటాఫ్ ఖరారు!



**2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9 వరకు ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల మాఫీ.. ఒకే విడతలో రూ.35 వేల కోట్ల నిధులు అవసరమవుతాయని అంచనా భూమి పాస్‌బుక్, రేషన్, ఆధార్ ప్రామాణికంగా అర్హత పీఎం కిసాన్ అందని వారికి వర్తింపజేయాలా? వద్దా?.. అన్నదానిపై పరిశీలన.. కేబినెట్‌లో చర్చించి విధివిధానాలు**

**హైదరాబాద్, జూన్ 16 (అక్షరం న్యూస్ )**

: రైతుల రుణమాఫీ విషయంలో కృతనిశ్చయంతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం.. ఇందుకు అవసరమైన ప్రణాళికలను వేగంగా రూపొందిస్తోంది. ఇప్పటికే నిధుల సమీకరణకు చర్యలు ప్రారంభించగా.. తాజాగా కటాఫ్ తేదీపైనా ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9వ తేదీ వరకు రుణాలు తీసుకున్న రైతులకు రూ.2 లక్షల చొప్పున మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ కటాఫ్ తేదీ ప్రకారం రుణమాఫీకి దాదాపు రూ.35 వేల కోట్ల మేర నిధులు అవసరమవుతాయని కూడా అంచనాకు వచ్చినట్లు సమాచారం. కాగా, రుణమాఫీకి అర్హులైన రైతు కుటుంబాలను గుర్తించేందుకు భూమి పాస్‌బుక్, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డులను ప్రామాణికంగా విడతలుగా కాకుండా.. ఒకేసారి మాఫీ రుణమాఫీని విడతల వారీగా కాకుండా ఒకేసారి చేసే యోచనలో ప్రభుత్వం ఉంది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఒక్కో విడతకు రూ.25 వేల చొప్పున నాలుగు విడతల్లో రూ.లక్ష మాఫీ చేసినప్పటికీ పలు ఇబ్బందులు తలెత్తాయి.

అసలు రుణంలో నుంచి కొంత మొత్తాన్ని మాఫీ చేయగా, మిగిలిన రుణానికి వడ్డీ పడింది. దాంతో ప్రభుత్వం చెల్లించింది కేవలం వడ్డీలకే సరిపోయింది తప్ప.. రైతులకు పెద్దగా న్యాయం జరగలేదు. దీనిపై అనేక విమర్శలు వచ్చాయి. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల రుణాన్ని ఒకే దఫాలో మాఫీ చేయాలని యోచిస్తోంది. అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందనే అభిప్రాయంలో ఉంది. ఇక, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకంలో అనర్హులుగా ఉన్నవారికి రుణమాఫీ అందించాలా? లేదా?

# విద్యుత్ ఒప్పందాల్లో అవకతవకలు లేవు.

## ఏ విచారణకైనా సిద్ధం



**హైదరాబాద్, జూన్ 16 (అక్షరం న్యూస్ )**

విద్యుత్ కొనుగోళ్లలో తెలంగాణ ప్రభుత్వానికి ఎక్కడా నష్టం జరగలేదని, ఆ విషయంలో ఏ విచారణకైనా సిద్ధమని రాష్ట్ర మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి చెప్పారు. ఆదివారం తెలంగాణభవన్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని ప్రభుత్వం ఎంక్వయిరీ కమిషన్ వేసింది. గత ప్రభుత్వ చేసుకున్న ఒప్పందాలపై విచారణ చేస్తున్నది. ప్రభుత్వం లేవనెత్తిన సందేహాలకు అసెంబ్లీలో సమాధానం కూడా ఇచ్చాం. శ్వేత పత్రాలు కూడా విడుదల చేశాం' అని తెలిపారు. విద్యుత్ ఒప్పందాలపై విచారణకు ప్రభుత్వం జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ వేసింది. కమిషన్ సందేహాలకు కేసీఆర్ సమాధానం ఇచ్చారు. పవర్ కమిషన్ ఉద్దేశం వేరేలా ఉంది. వాదన వినకుండా, విచారణ చేయకుండా తీర్పు ఇచ్చేలా కనపిస్తోంది. అందుకు నరసింహారెడ్డి విచారణ అర్హత లేదని, కమిషన్ బాధ్యతల నుంచి తప్పుకోవాలని సూచించారు. అన్ని ఆధారాలు చూపించారు' అని మాజీ మంత్రి చెప్పారు. వివరణ ఇచ్చేందుకు ఈ నెల 30 వరకు అవకాశం ఇవ్వాలని అడిగితే ఇవ్వలేదు. 15 లోపే వివరణ ఇవ్వాలన్నారు. జస్టిస్ నరసింహారెడ్డి మారిపోయారు. తెలంగాణ వ్యక్తిగా ఉన్న వ్యక్తి ఇప్పుడు మారారు. చీకట్లో ఉన్న తెలంగాణను వెలుగుల తెలంగాణగ మార్చిన కేసీఆర్‌పై ఆయన సానుభూతి ఉంటుందనుకున్నాం. కానీ ఆయన తీరు అలా లేదు. ఆయన తన అభిప్రాయాన్ని ముందే మీడియాకు చెబుతున్నాడు. ఇది తప్పు' అని జగదీష్‌రెడ్డి చెప్పారు.

# నీట్ ఎగ్జామ్‌లో అవకతకవలపై మోదీ స్పందించాలి.

## కేటీఆర్ బహిరంగ లేఖ



**హైదరాబాద్, జూన్ 16 (అక్షరం న్యూస్ )**

కష్టపడి చదివే తమ పిల్లలు డాక్టర్ కావాలని కలలు కన్న తల్లిదండ్రుల ఆశలపై గందరగోళంగా మారిన నీట్ పరీక్షా వ్యవహారం నీళ్లు చల్లిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఓవైపు బీహార్‌లో రూ.30 లక్షల చొప్పున నీట్ ప్రశ్నాపత్రాలు విక్రయించారని, ఇప్పటికే పదుల సంఖ్యలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలొస్తున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం దారుణమని మండిపడ్డారు. ఆది నుంచి నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్య వైఖరిని అనుసరిస్తోందని విమర్శించారు.

అత్యంత ప్రతిష్టాత్మకమైన నీట్ ఎగ్జామ్‌పై ఇన్ని ఆరోపణలు, అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ మోదీ సర్కార్ ఇప్పటి వరకు స్పందించకపోవడం దారుణమని మండిపడ్డారు. ప్రతిసారి విద్యార్థులతో పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించే ప్రధాని.. కీలకమైన నీట్ పరీక్షపై మాత్రం మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యార్థులకు, లక్షలాదిమంది తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాలని కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి రాసిన బహిరంగ లేఖలో కేటీఆర్ డిమాండ్ చేశారు.

గతంలో ఎప్పుడూ లేని విధంగా నీట్ ఎగ్జామ్‌లో ఏకంగా 67 మందికి ఫస్ట్ ర్యాంక్ రావటం ఎన్నోరకాల అనుమానాలకు

# ఈవీఎంలు బ్లాక్ బాక్సులవంటివే..!

## ఎలాన్ మస్క్ ట్వీట్‌కు రాహుల్ గాంధీ స్పందన

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను కొంత మేరకు హ్యాక్ చేసే అవకాశాలున్నాయని.. ఈ ఈవీఎంలను వాడకుండా పక్కన పెట్టాలని ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. భారత్‌లో వినియోగించే ఈవీఎంలు బ్లాక్ బాక్సుల వంటివని.. కనీసం వాటిని పరిశీలించేందుకు సైతం ఎవరికీ అనుమతి ఇవ్వరని విమర్శించారు. ఇలాంటివి చూస్తుంటే మన ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతపై తీవ్రస్థాయిలో సందేహాలు కలుగుతున్నాయని రాహుల్ పేర్కొన్నారు. వ్యవస్థల్లో జవాబుదారీతనం లోపించినప్పుడు ప్రజాస్వామ్యం ఓ బూటకంగానే మిగిలిపోతుందన్నారు. అయితే, మొబైల్ ఫోన్ సహాయంతో ఈవీఎంను హ్యాక్ చేసిన ఆరోపణలపై ముంబయి నార్త్ వెస్ట్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో 48 ఓట్లతో గెలిచిన శివసేన (ఏక్‌నాథ్ షిండే) ఎంపీ అభ్యర్థి రవీంద్ర వైకర్ బంధువుపై కేసు నమోదైన కేసుకు సంబంధించిన క్లిప్పింగ్‌ను సైతం రాహుల్ జతచేశారు.

రాహుల్ గాంధీ చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఇప్పటి వరకు 25వేల మందికిపైగా లైక్ చేశారు. మరో ఎలాన్ మస్క్ ట్వీట్‌పై కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ సైతం స్పందించారు. భారతీయ ఈవీఎంలను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరన్నారు. భారతీయ ఈవీఎంలు సురక్షితమైనవని.. వాటికి ఎలాంటి కనెక్టివిటీ లేదరన్నారు. బ్లూటూత్, వైఫై లేదని.. ఇంటర్నెట్ సదుపాయం లేదరన్నారు. రీప్రోగ్రామ్ చేయలేరని ఫ్యాక్టరీ ప్రోగ్రామ్డ్ కంట్రోలర్‌లని పేర్కొన్నారు.



# తెలంగాణలో ఐదురోజులు వానలు..

## ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

**హైదరాబాద్, జూన్ 16 (అక్షరం న్యూస్ )**

తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. అలాగే,



# జీరో టెర్రర్ ప్లాన్ అమలు చేయండి.

## కశ్మీర్ ఏజెన్సీలను ఆదేశించిన అమిత్ షా

కశ్మీర్: జమ్మూ కాశ్మీర్‌లో భద్రతా పరిస్థితులను సమీక్షించడానికి కేంద్ర హెూం మంత్రి అమిత్ షాఆదివారం ఢిల్లీలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. కాశ్మీర్ లోయలో ఉగ్రవాదులను అణచివేసేందుకు ఏరియా డామినేషన్, జీరో టెర్రర్ ప్రణాళికలను అమలు చేయాలని ఏజెన్సీలను ఆయన ఆదేశించారు. మిషన్ మోడ్‌లో సమన్వయంతో పని చేసి సత్వరంగా స్పందించాలని షా ఆదేశించారు.

ఏజెన్సీలు సమన్వయాన్ని కొనసాగించి సున్నితమైన ప్రాంతాలను గుర్తించి వాటి భద్రతపై దృష్టి సారించాలని సూచించారు. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదంపై పోరాటం కొనసాగుతుందని.. దాన్ని పూర్తిగా అంతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రభుత్వం అనుసరిస్తున్న జీరో టాలరెన్స్ విధానాన్ని పునరుద్ఘాటించారు. ఉగ్రవాద దాడుల నేపథ్యంలో వాటిని




# ఎంఎల్ఏ రాజా సింగ్ అరెస్ట్

.తెలంగాణ రాష్ట్రంలో గోవధ నిషేధం కొనసాగుతున్నప్పటికీ అక్రమంగా గోవులను తరలించే వారికి అడ్డుకుంటే దాడులు చేస్తారా అంటూ ఫైర్ అయ్యారు గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ .అలాగే ఢిల్లీలో ఉన్న ఆయన రేపు మెదక్ పట్టణానికి అల్లరి మూకల దాడిలో గాయపడిన వారిని పరామర్శించడానికి తాను వస్తానని ట్విట్టర్ వేదికగా తెలిపారు. ఎమ్మెల్యే రాజాసింగ్ అక్కడకు వెళితే అల్లర్లు చెలరేగే అవకాశం ఉందని భావించిన పోలీసులు ఆయనను ఎయిర్ పోర్టులో అరెస్ట్ చేసినట్లు స్వయంగా రాజాసింగ్ తన ట్వీట్ లో చెప్పారు.



# నిందితుడికి చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు

- మంత్రులు శ్రీధర్ బాబు, దనసరి అనసూయ (సీతక్క)
- బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున సంపూర్ణ అండదండలు
- బాధిత కుటుంబానికి రైస్ మిల్ ద్వారా ఐదున్నర లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మరో రెండున్నర లక్షల నష్ట పరిహారం
- చిన్నారి తండ్రికి ఆసిఫాబాద్ లో ఉద్యోగం కల్పన
- సుల్తానాబాద్ కాట్నపల్లి గ్రామ సంఘటన బాధితురాలి కుటుంబానికి పరామర్శ



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ -16 అక్షరం న్యూస్**

సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి రైస్ మిల్ లో జరిగినసంఘటన అమానుషమని, నిందితుడికి చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో మమత ఇండస్ట్రీస్ వద్ద ఇటీవల 6 ఏళ్ళ పసిపాపపై జరిగిన సంఘటన ప్రదేశాన్ని మంత్రులు దుదిళ్ళ శ్రీధర్ బాబు, దనసరి అనసూయ (సీతక్క) పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, చింతకుంట విజయ రమణారావులతో కలిసి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుల్తానాబాద్ లో మీడియా ప్రతినిధులతో లిరాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ,లి పసిపాప తల్లిదండ్రులు నిద్రపోయే సమయంలో రైస్ మిల్లులో పని చేసే బీహార్ కు చెందిన వ్యక్తి తల్లిదండ్రుల దగ్గర నుంచి పాపను ఎత్తుకు వెళ్లి అత్యాచారం చేసి హత్య చేయడం జరిగిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, ఎంపీ, సహచర ఎమ్మెల్యేలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పోలీసు శాఖ మరింత భద్రత కల్పన, నిఘా పెంపు, డ్రగ్స్ మాదక ద్రవ్యాలు, గంజాయి వంటి దురలవాట్లకు గురైన వారిని గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నేరం చేసిన వ్యక్తులకు సరైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు పకడ్బందీగా తీసుకుంటు న్నామని, భవిష్యత్తులో పోలీసు కార్యక్రమాలు పటిష్టం చేస్తామని, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామం రైస్ మిల్ లో పనిచేస్తున్న దంపతుల 6 సంవత్సరాల బాలికను బీహార్ కు చెందిన నిందితుడు అత్యాచారం చేసి హత్య చేయడం జరిగిందని అన్నారు. బాలిక అదృశ్యంపై సమాచారం అందిన వెంటనే నిమిషాలలో పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి తనిఖీలు చేసి సంఘటన స్థలంలో విచారించి నిందితుడిని పట్టుకున్నారని, అప్పటికే ఆ బాలిక చనిపోయిందని అన్నారు. మానవ ప్రపంచం క్షమించరాని నేరాన్ని నిందితుడు చేశాడని, పూర్తి స్థాయి వివరాలు తెలుసుకునేందుకు మంత్రి స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి రావడం జరిగిందని, ఆ చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించామని అన్నారు. చిన్నారి బాలికను ఆ కిరాతకుడు దారుణంగా హత్య చేయడమనేది ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారని అన్నారు. ఈ కేసులో నిందితుడికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులో త్వరిత గతిన శిక్ష పడే విధంగా ఆధారాలు ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు. పోలీసులకు సమాచారం అంది బాలిక ఆచూకీ తెలుసుకునే లోపే నిందితుడు ఆ బాలికను హత్య చేయడం, ఒక గంట వ్యవధిలో ఇది జరగడం దురదృష్టకరమని నిందితుడిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అనంతరం లిపెద్దపల్లి క్యాంపు కార్యాలయం వద్ద ఈ సంఘటనపై మంత్రుల బృందం ఎంపీ., ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ లతో కలిసి మీడియా సమావేశంలి నిర్వహించారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ,లి డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడినవారు ఇటువంటి దారుణాలకు పాల్పడుతున్నా రని గమనించామని అన్నారు. డ్రగ్స్, గంజాయిని ఉక్కు పాదంతో అణిచి వేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని, వ్యక్తి యొక్క ఆరోగ్యంతో పాటు సమాజానికి సైతం డ్రగ్స్, గంజాయి నష్టం చేస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి నిందితులకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన శిక్ష పడే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకొని, నిందితుడికి త్వరగా శిక్ష పడే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా తగు విధమైన జాగ్రత్త చర్యలు పోలీస్ కమీషనర్ చేపట్టడం జరుగుతుందని, ప్రతి ఇంటిలో పనిచేసే డొమెస్టిక్ హెల్పర్, ప్రతి పరిశ్రమలో పనిచేసే వర్కర్ల బ్యాక్ గ్రౌండ్ చెక్ చేసిన తర్వాతే వారికి ఉపాధి కల్పించడం జరుగుతుందని, ఇది ప్రత్యేకంగా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. డ్రగ్స్, గంజాయి మాదకద్రవ్యాల వినియోగంపై పోలీసు శాఖ ఉక్కు పాదం మోపుతుందని మంత్రి తెలిపారు. బాధిత కుటుంబానికి జరిగిన నష్టం ఎవరూ తీర్చలేరని, ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు చిన్నారి తండ్రికి ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ తో చర్చించి ఉద్యోగం కల్పించనున్నట్లు, వారికి సొంత ఇంటి మంజూరు, ఆ తల్లిదండ్రుల వద్ద ఉన్న మరో పాప చదువు బాధ్యతలను సైతం ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,లి సుల్తానాబాద్ లో జరిగిన చిన్నారి సంఘటన పట్ల యావత్ రాష్ట్రం దిగ్భ్రాంతికి గురైందని, సభ్య సమాజం తలదించుకునే విధంగా ఆ ఘటన జరగడం దురదృష్టకరమని అన్నారు. బాధిత కుటుంబానికి సంబంధిత రైస్ మిల్ నుంచి ఐదున్నర లక్షల రూపాయల పరిహారం, అదేవిధంగా మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యమంత్రిని కలిసి చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం తరపున మరో రెండున్నర లక్షల పరిహారం అందించాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఈ ప్రాంతంలో దాదాపు 200 పైగా రైస్ మిల్లులు ఉంటాయని, చాలా కాలంగా సీజన్ సమయంలో ఒరిస్సా, బీహార్, మధ్యప్రదేశ్ నుంచి కార్మికులు ధాన్యం కొనుగోలు సమయాల్లో వచ్చి పని చేస్తారని, ఎప్పుడు ఇలాంటి సంఘటనలు జరగ లేదని, దీని పట్ల చాలా బాధపడుతున్నా మని అన్నారు. ఈ పర్యటనలో మంత్రుల వెంట డిసిపి ఎం.చేతన, ఏ.సి.పి.లు గజ్జి క్రిష్ణ, రమేష్, సి.ఐ.క్రిష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను గుర్తుంచి సంక్షేమానికి కృషి చేయండి



**పెద్దపల్లి టౌన్ జూన్ 16 అక్షరం న్యూస్**

పెద్దపెల్లి జిల్లా కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దూదిళ్ళ శ్రీధర్ బాబుని మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి బొకే అందజేసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ రాక తొలి మలిదశ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు అందరికీ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ 250 గజాల ఇంటి స్థలాన్ని అందరికీ వర్తింపచేయాలని కేవలం ఎఫ్ఐఆర్ ఉన్న వాళ్ళకి కాకుండా ఉద్యమాన్ని ఉవ్వెత్తిన లేపి నష్టపోయిన ఉద్యమకారులను కూడా గుర్తించి అందరికీ న్యాయం చేయాలని కోరారు తెలంగాణ రాష్ట్రం వస్తేనే మన నీళ్లు నిధులు నియామకాలు మనకు వస్తాయని తమ జీవితాలను త్యాగం చేసి ఉద్యమంలో 13 ఏళ్లు అన్ని పక్కన పెట్టి కేవలం తెలంగాణ రాష్ట్రం కోసమే పని చేశామని అన్ని రకాలుగా నష్టపోయి జీవితాలే భారంగా ఉద్యమకారులు అందరు బతుకుతున్నారని వారి బ్రతుకులు చూసిన ఏసిసి అగ్ర నాయకురాలు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ మేనిఫెస్టోలో ఉద్యమకారుల గురించి ఆలోచించి వారికి భూమి పెన్షన్ ఇస్తామని చెప్పడం హర్షణీయమని చెప్పారు ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం ఒక కమిటీ వేసి ప్రభుత్వం నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు ఉద్యమకారుల పూర్తి సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని అసెంబ్లీ ఎన్నికల సమయంలో వేల మంది ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీని అధికారంలో తీసుకురావడానికి కృషి చేశారని గుర్తు చేశారు ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి మీదనే ఉద్యమకారులు అందరూ ఆశలు పెట్టుకున్నారని వెంటనే ప్రభుత్వం ఉద్యమకారుల గురించి ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కట్కూరి సుధాకర్ పెంచాల మల్లయ్య కందుల సదాశివ రౌతు సందీప్ పల్లె కొమరయ్య మాడ భాస్కర్ బుర్ర స్వరూప ఎండి రహీం రజ్వీరగౌడ్ మూల మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## గో సంరక్షకులను పోలీసులు అరెస్టు చేయడం సమంజసం కాదు..

**పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్...**




**మెదక్ బ్యూరో, పెద్ద శంకరంపేట్, జూన్16(అక్షరం న్యూస్ ):**

గోవులను సంరక్షించాలని కోరుతూ నిన్న మెదక్ పట్టణంలో జరిగిన సంఘటనకు సంఘీభావం ప్రకటించిన మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్.. మెదక్ పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ తో పాటు పలువురు బిజెపి నాయకులను గో సంరక్షకులను పోలీసులు అరెస్టు చేయడం సమంజసం కాదని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ పేర్కొన్నారు.. ఆదివారం పెద్ద శంకరంపేట లోని బిజెపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవులను సంరక్షించాలని హైకోర్టు ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు... . నిన్న మెదక్ లో జరిగిన ఘటనలో పోలీసులు మాత్రం బిజెపి నాయకులను.. గో సంరక్షకులను అర్ధరాత్రి అరెస్టు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు.. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ప్రభుత్వం పోలీసులు పాటించాలని ఆయన డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు.. మాజీ సర్పంచులు సూర్య ప్రకాష్ అశోక్ శ్రావణ్ కుమార్ మంగలి కృష్ణ ఎర్ర శ్రీహరి తదితరులు పాల్గొన్నారు...

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి , జూన్ -16 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా నూతన కలెక్టర్ గా కోయ శ్రీ హర్ష ఆదివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా నారాయణపేట జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ను ఆర్డీఓ బి.గంగయ్య, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, పెద్దపల్లి తహసిల్దార్, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది, జిల్లా అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

## పశు వైద్యశాల ఏర్పాటు చేయాలి

**పశువులకు ఆసుపత్రి లేక సకాలంలో అందని వైద్య సేవలు**




**మహబూబాబాద్ /గార్ల /జూన్ 16/అక్షరం న్యూస్...**

మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల పరిధిలోని చిన్నకిష్టపురం గ్రామపంచాయతీ సమీపంలో పశు వైద్య శాల ఏర్పాటు చేసి, పశువులకు సకాలంలో వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఉమ్మడి ముల్కనూర్ గ్రామపంచాయతీ పరిధిలోని,ముల్కనూర్ గ్రామంలో పశు వైద్యశాల ఉన్నప్పటికీ చిన్నకిష్టపురం గ్రామపంచాయతీ ప్రజలకు దూరం కావడంతో పశువులకు సకాలంలో వైద్యం అందడం లేదని అంటున్నారు. చిన్నకిష్టపురం గ్రామపంచాయతీ పరిధిలో పశు వైద్యశాల లేక పశువులకు ప్రయివేటు వైద్యం అందించాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన చెందుతున్నారు.పశువైద్యశాల ఏర్పాటు చేస్తే చిన్నకిష్టపురం గ్రామపంచాయతీ పరిధిలోని దేశ్య తండ, మంగళితండ, ఎస్ టీ కాలనీ, సర్వన్ తండ రైతులకు అందుబాటులో ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. తెల్ల పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పెరటి కోళ్లకు మందులను అందుబాటులో ఉంచి వైద్యం అందించాలని ప్రజలు కోరుతున్నారు. పశువైద్యశాల ఏర్పాటు చేసి అవసరం మేర వైద్యులు, స్టాఫ్ ను నియమించి, మందులు అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు. పశువైద్యశాలలో గాజుగుడ్డ, సిరంజీలు, కుక్కలకు సంబంధించిన యాంటీ రేబిస్ వ్యాక్సిన్, యాంటీ స్నేక్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలని, పశువైద్యశాల ఏర్పాటు దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు, ప్రజా సంఘాలు కోరుతున్నారు.




## టోల్ చార్జీల పెంపు సరికాదు

**రైతుబంధుసమితిమాజీఅధ్యక్షుడు: నాగరాజ్ గౌడ్**



**కామారెడ్డి జిల్లా/కామారెడ్డి:ఎల్లారెడ్డి/జూన్ 16/అక్షరం న్యూస్ :**

కేంద్ర ప్రభుత్వం టోల్ గేట్ ఛార్జీలు 3 నుంచి 5 శాతం పెంచడం శోచనీయమని మండల రైతుబంధు సమి తి మాజీ అధ్యక్షుడు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని టోల్ ఛార్జీల పెంపును వాయిదా వేసిన కేం ద్రం ఎన్నికలు ముగియడంతో ఈనెల3నుం చి టోల్ చార్జీలను పెంచుతూ ఆదేశాలు జా రీ చేయడం సమంజసం కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఎ న్నికల వరకు వేచి ఉండి చివరి దశ ఎన్నిక లు పూర్తయిన వెంటనే వినియోగదారు రుసుము రేట్ల సవరణ అమలులోకి తీసుకు రావడం కేంద్ర ప్రభుత్వానికి తగదన్నారు టోల్ ఛార్జీల పెంపుతో రవాణా రంగంపై ముఖ్యంగా రైతుల పై పెను ప్రభావం పడు తుందన్నారు ఇప్పటికే సామాన్య ప్రజలపై భారం పడుతోందని మళ్ళీ టోల్ గేట్ చార్జీ లు పెంచడంతో మరింత భారం పడి రవా ణా చేసే నిత్యావసర వస్తువులు, ప్రతి వస్తు వు చార్జీలు పెరిగే అవకాశం ఉంటుందన్నా రు కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి పెంచి న టోల్గేట్ చార్జీలను సత్వరమే ఉపసంహ రించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

## పుస్తకాల్లో తప్పులు ప్రభుత్వ అనాలోచితమే

- పింఛన్ల పెంపు, ఇందిరమ్మ ఇండ్ల ఊసే లేదు
- పక్క రాష్ట్రాన్ని చూసి నేర్చుకోండి
- బిజెపి మండలాధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 16(అక్షరం న్యూస్):**

ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్లే పాఠ్యపుస్తకాల్లో తప్పులు జరిగాయని బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులకు పంపిణీ చేసిన పుస్తకాలను మళ్లీ తీసుకోవడం వల్ల రాష్ట్ర ఖజానాపై మరింత భారం పడుతుందని సూచించారు. పక్క రాష్ట్రంలో ఇదే జరిగిందని, ఇక్కడ ఎందుకు రిటర్న్ తీసుకుంటున్నారని ప్రశ్నించారు. హామీల అమలులో పక్క రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడుని చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేర్చుకోవాలంటూ హితవు పలికారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలైనా హామీలు అమలు చేయడం లేదని, వారు చెప్పిన 100 రోజులు, ఆరు నెలల డెడ్ లైన్ లు ముగుస్తూనే ఉన్నాయని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన కొన్ని గంటల్లోనే చంద్రబాబు ఐదు హామీలపై సంతకం పెట్టారని, కానీ మన రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ల పెంపు ఊసే లేదని ఆరోపించారు. సొంతిల్లు లేని వారు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని స్పష్టం చేశారు. ఏపీలో వృద్ధాప్య పెన్షన్లను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచారని, గత నెల పెన్షన్ కలిపి ఆంధ్రప్రదేశ్ లో రూ.7 వేలు ఇస్తున్నారని ఇక్కడ కూడా రేవంత్ రెడ్డి ఆరు నెలల పెన్షన్ ను వృద్ధులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# చిగురిస్తున్న ఆశలు

**20,21,22 ప్యాకేజి పనులపై సమీక్ష హర్షణీయం**

**రైతుల పక్షపాతి మొహమ్మద్ అలీ షబ్బీర్**

**రైతుబంధుసమితి మాజీ అధ్యక్షుడు: నాగరాజ్ గౌడ్**



కామారెడ్డి జిల్లా/కామారెడ్డి: ఎల్లారెడ్డి/జూన్16/అక్షరం న్యూస్: జిల్లాకు సాగు నీరు అందించే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు 20,21 22 ప్యాకేజీ పెండింగ్ పనులపై ప్రభుత్వ స లహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఇరిగే షన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించడం హర్షణీయమని మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు నాగరాజ్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ కామారెడ్డి జిల్లా రైతులకు 2 లక్ష ల 75,000 ఎకరాలకు సాగునీరు అందించే ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్సార్ హయాంలో ప్రారంభించిన ప నులు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆగిపోయాయని అన్నారు 20.21 22 ప్యాకేజి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్త యితే షబ్బీర్ అలీకి, కాంగ్రెస్ పార్టీకే పేరు వస్తుందని ప్రాజెక్టు పూర్తి కాకుండా పదేళ్ల పాటు కక్ష కట్టి నిధులు ఆపేశారన్నారు పదే ళ్ల తర్వాత తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే షబ్బీర్ అలీ 20,21,22 ప్యాకే జి పనులు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును ప ట్టుదలతో పూర్తి చేయించడమే లక్ష్యంగా ఇరిగేషన్ అధికారులతో పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించి ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రాజెక్టు ప్యా కేజీ పనులకు అవసరమయ్యే నిధులను మంజూరు చేయించి పనులను వేగవంతం చేసేందుకు కృషి చేస్తాననడం జిల్లా రైతాం గానికి తీపి కబురు అందించారన్నారు ప్రా ణహిత చేవెళ్ల ప్రాజెక్టు 20,21,22 ప్యాకేజి పనులను పూర్తి చేసి జిల్లా రైతులకు నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ఇరిగేషన్ అధికారుల తో సమీక్ష నిర్వహించడం పట్ల ప్రాణహిత-చేవెళ్ల ఎత్తిపోతల పథకంపై రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయని జిల్లా సస్యశ్యామలంగా మారుతుందని అ ఘనత ప్రభుత్వ సలహా దారు షబ్బీర్ అలీ కే దక్కుతుందని యావ త్ జిల్లా రైతాంగం పక్షాన ధన్యవాదాలు తె లుపుతున్నామన్నారు

# గుట్కా అమ్మితే చర్యలు తప్పవు

**వంగర ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు**

హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 16(అక్షరం న్యూస్):

గుట్కా నిషేధితమైందని, ఎవరు అమ్మకూడదని వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు సూచించారు. ఆదివారం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు కిరాణా షాపులపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గుట్కా అమ్మే వాళ్ళ సమాచారం తెలిస్తే 100 కు ఫోన్ చేయాలని కోరారు. వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని కిరాణా షాపుల్లో దాడులు నిర్వహించి చర్యలు తీసుకుంటామన్నారు. గుట్కా అమ్మకాలపై సమాచారం తెలియజేస్తే రైడ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. యువత గంజాయి, గుట్కా కు అలవాటు పడితే పోలీసులకు సమాచారం అందించాలని, వారికి కౌన్సిలింగ్ ఇస్తామని తెలిపారు. గంజాయి, గుట్కా అమ్మిన వారిపై, సరఫరా చేసిన వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తామన్నారు. గుట్కా రవాణా కాకుండా ప్రజలు సహకరించాలని కోరారు.



# మల్కాజ్గిరి ప్రజల నమ్మకాన్ని నిలబెడతా

ఎల్ బి నగర్ .జూన్ 16 ప్రభ న్యూస్.మల్కాజ్గిరి నియోజకవర్గ ప్రజలకు ఒక సేవకుడిలా ప్రజాసేవ చేస్తానని పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ తెలిపారు..పార్లమెంట్ ఎన్నికలలో ఈటల రాజేందర్ అత్యధిక మెజారిటీతో గెలిచిన సందర్భంగా ప్రజల వద్దకే వచ్చి కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమ%శీ%. జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి నేతృత్వంలో ఆదివారం నిర్వహించారు.వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో చెట్ల మొక్కలు నాటిన అనంతరం వివిధ కాలనీల సంక్షేమ సభ్యులతో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుదు ఈటల రాజేందర్ సమావేశమై పార్లమెంట్ ఎన్నికలలో ఆశీర్వదించిన ప్రజానీకానికి ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తన ఉపన్యాసంలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలలో నియోజకవర్గ ప్రజానీకం నా పై ఎంత నమ్మకంగా ప్రజలు ఓట్లు వేసి గెలిపించారో అంతే బాధ్యతగా మంచి సంక్షేమ పాలన రాజకీయాలకతీతంగా అందిస్తానని అన్నారు. తమ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి కార్పొరేటర్లకు పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నాయకత్వ సహకారంతో చట్టసభల్లో మంచి విప్లవాత్మక మార్పులు చేసే దానిలో మా నాయకుడు ఉంటాడని తల ఎత్తుకునేలా నా నియోజవర్గ ప్రజలు చెప్పుకునే విధంగా పేరు తెచ్చుకుంటానని పేర్కొన్నారు.

తన గెలుపులో కీలక బాధ్యతలు నిర్వహించిన నాయకులకు, కార్యకర్తలకు, వివిధ సంఘాల నాయకులకు, మరియు ఓట్లు వేసిన గెలిపించిన మల్కాజ్గిరి ప్రజానీకానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామారంగారెడ్డి, కొత్త రవీందర్ గౌడ్,



కుంట్లూరు వెంకటేష్ గౌడ్, వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, నాంపల్లి రామేశ్వర్,వివిధ కాలనీల సంక్షేమ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఘటనలో 9 మందిపై కేసు నమోదు



మెదక్ అర్బన్, జూన్ 16 : మెదక్ పట్టణంల శనివారం రాత్రి ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో 45 మందిని గుర్తించి, అందులో 9 మందిని అరెస్ట్ చేసి, 3 కేసులు నమోదు చేసినట్లు మల్టీజోన్ ఐజీ రంగనాద తెలిపారు. ఆదివారం మెదక్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో మీడియాకు ఆయన వివరాలు వెల్లడించారు. పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు.ఎవరూ రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించవద్దన్నారు. సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని కోరారు. మరికొంత మందిని రిమాండ్ చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పశువులు తరలిస్తున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు తెలపాలని సూచించారు. ఎవరూ కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని, ఎంత వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.

# గోవులను తరలిస్తే చర్యలు తప్పవు

## జిల్లా ఎస్పీ గౌస్ అలం

ఆదిలాబాద్ :పశువుల అక్రమ రవాణా నిరోధానికి తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దుల్లో అంతర్ రాష్ట్ర చెక్పోస్టులు ఏర్పాటు చేసి 20 రోజులు నిఘా పెట్టినట్టు అదిలాబాద్ ఎస్పీ గౌస్ అలం తెలిపారు. ఆదివారం పోలీస్ అధికారులతో బక్రీద్ పండగ పురస్కరించుకొని శాంతి భద్రతలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇరు రాష్ట్రాల సరిహద్దుల్లోఆరు అంతర్ రాష్ట్ర, ఆరు అంతర్ జిల్లా చెక్పోస్టులను ఏర్పాటుచేసి ముమ్మర తనిఖీలు చేపట్టాలని సూచించారు.

బక్రీద్ పండుగను జిల్లా ప్రజలు మత సామరస్యాన్ని కాపాడుతూ ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ గౌష్ ఆలం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు రేపటి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గత 20 రోజులుగా ఆరు అంతర్రాష్ట్ర, ఆరు అంతర జిల్లా చెక్పోస్టులను ఏర్పాటు చేసి ప్రతి చెక్ పోస్ట్ నందు 5 గురు సిబ్బందిని ఏర్పాటుచేసినట్టు తెలిపారు.24 గంటలు వాహనాల తనిఖీలు చేపట్టి ఆవుల అక్రమ రవాణా జరగకుండా విధులను నిర్వర్తిస్తున్నట్లు తెలియజేశారు.ఆదిలాబాద్, ఇచ్చోడ, ఉట్నూర్ మూడు ప్రధాన పట్టణాల్లో ఆకస్మిక తనిఖీలను నిర్వర్తిస్తూ అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్టు తెలియజేశారు.బక్రీద్ పండుగ సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలో, జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తుల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు సామాజిక మాధ్యమాలలో వచ్చే వదంతులను నమ్మకూడదని తెలియజేశారు, ఎటువంటి సమాచారం అందజేయాలన్న డైల్ %-% 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లకు సంప్రదించాలని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్రావు, డిఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, సిఐలు ఎస్సైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన కొమురవెల్లి మల్లన్న క్షేత్రం





చేర్యాల, జూన్ 16 : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. మల్లన్న స్వామి మమ్మేలు స్వామి అంటూ భక్తులు చేసిన నామస్మరణలతో శైవక్షేత్రం పులకరించింది. విద్యా సంస్థలకు సెలవులు ముగిసినప్పటికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కొమురవెల్లి క్షేత్రానికి 25వేల మంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ ఈవో ఏ.బాలాజీశర్మ తెలిపారు.

శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు రాతిగీరలు వద్ద ప్రదక్షణలు, కోడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు నిర్వహించారు.

## హైదరాబాద్‌లో నేడు ట్రాఫిక్ ఆంక్షలు



బక్రీద్ ప్రార్థనల సందర్భంగా మాసబ్ ట్యాంక్ సమీపంలోని హాకీ గ్రౌండ్, మీర్ ఆలం దర్గా, లంగర్ హౌస్ పరిసరాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు అమలు విధించారు. ఈ మేరకు ఇన్ చార్జి ట్రాఫిక్ జాయింట్ సీపీ విశ్వనాథ్ ట్రాఫిక్ ఆంక్షల వివరాలను వెల్లడించారు. ఉదయం 8 గంటల నుంచి 11:30 గంటల వరకు వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గమ్య స్థానాలకు చేరుకోవాలని తెలిపారు.

ప్రార్థనలు చేసేందుకు వచ్చే ముస్లింలు తమ వాహనాలను ఈద్గాల సమీపంలో పోలీసులు ఏర్పాటు చేసిన పార్కింగ్ ఏరియాల్లో పార్క్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రార్థనలకు వచ్చే వాళ్లు, వాహనదారులు ఈ ట్రాఫిక్ ఆంక్షలను గుర్తించాలని అధికారులు స్పష్టం చేశారు.

## కేసీఆర్ లేఖపై స్పందించిన జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి



హైదరాబాద్, జూన్ 16: విద్యుత్ కొనుగోళ్లపై వివరణ ఇస్తూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాసిన లేఖపై పవర్ కమిషన్ చీఫ్, జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి స్పందించారు. పవర్ కమిషన్‌కు కేసీఆర్ ఇచ్చిన వివరణ లేఖపై విచారణ మొదలుపెట్టిన జస్టిస్ నరసింహా రెడ్డి.. ఆ లేఖలో పేర్కొన్న అంశాలను పరిశీలించారు. లీగల్ అంశాలను సైతం లీగల్ టీమ్ పరిశీలించాలని పవర్ కమిషన్ చీఫ్ ఆదేశాలు జారీ చేశారు. కేసీఆర్ ఇచ్చిన వివరణలో సంతృప్తి చెందకపోతే ప్రత్యక్ష విచారణకు పిలుస్తామని జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి ఇప్పటికే ప్రకటించారు.

లేఖ అంశంపై మీడియాతో మాట్లాడిన జస్టిస్ నరసింహా రెడ్డి.. కీలక కామెంట్స్ చేశారు. కేసీఆర్ పంపిన లేఖ తమకు అందిందన్నారు. కేసీఆర్ తన లేఖలో పలు అంశాలను ప్రస్తావించారన్నారు. ఛత్తీస్‌గఢ్ పవర్ పర్చేస్, భద్రాద్రి యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ అంశాల్లోని కొన్ని ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారన్నారు. కేసీఆర్ చెప్పిన విషయాలను నిపుణుల కమిటీతో చర్చించాల్సి ఉందన్నారు. లెటర్‌లో కేసీఆర్ చెప్పిన అంశాలను పరిశీలిస్తున్నామన్నారు. ఎవరికైనా తమ అభిప్రాయాలను నిస్సందేహంగా చెప్పే స్వేచ్ఛ ఉంటుందన్నారు.

కేసీఆర్ తెలిపిన అభ్యంతరాలపై పునఃపరిశీలన జరుపుతామని జస్టిస్ నరసింహా రెడ్డి అన్నారు. జరిగిన పరిణామాలను మాత్రమే తాను మీడియా ముందు వివరించానని ఆయన చెప్పుకొచ్చారు. ఎవరి అభ్యంతరాలు వారికి ఉండటం సహజం అన్నారు. కేసీఆర్ చెప్పిన వివరాలకు, వాస్తవాలకు సరిపోల్చాల్సి ఉందని చెప్పారు. వాస్తవాలు ఏంటనేదానిపై %దీఎజూ% ప్రతినిధులని కూడా వివరాలు అడుగుతామని జస్టిస్ నరసింహారెడ్డి తెలిపారు. కేసీఆర్ పంపిన లెటర్‌పై మంగళవారం నాడు విశ్లేషణ జరుపుతామని.. దానికి అనుగుణంగానే తదుపరి చర్యలు ఉంటాయని జస్టిస్ నరసింహారెడ్డి చెప్పారు.

## 64 కేజీల గంజాయి సీజ్ చేసాం.. టాస్క్ ఫోర్స్ డీసీపీ




హైదరాబాద్: భవాని నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 64 కేజీల గంజాయి పట్టుకుని సీజ్ చేసామని, ఈ ఘటనలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని టాస్క్ ఫోర్స్ డీసీపీ రేష్మి పెరుమాళ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం డీసీపీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గతంలో ఈ ముగ్గురిపై ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసులు ఉన్నాయని, ప్రధాన నిందితుడు షేక్ పర్వేజ్ హైదరాబాద్‌లోని ఆసిఫ్‌నగర్‌కు చెందినవాడని చెప్పారు. రావులపాలెం, హైదరాబాద్‌లోని లంగర్ హౌస్‌లో పీఎస్‌లో ఎన్డీపీఎస్ కేసులు ఉన్నాయన్నారు. రావులపాలెం ఎన్డీపీఎస్ కేసులో షేక్ పర్వేజ్ అరెస్ట్ అయ్యి రాజమండ్రి జైలులో ఉన్నాడని చెప్పారు. అదే సమయంలో ఒడిశాలోని కలిమెల ప్రాంతానికి చెందిన గంజాయి రైతు దీపక్‌ని కలిశాడని డీసీపీ తెలిపారు.

ఏప్రిల్, 2024 నెలలో లంగర్ హౌజ్ ఎన్డీపీఎస్ కేసులో షేక్ పర్వేజ్ జైలు నుండి విడుదలయ్యాడని, బయటకు వచ్చాక సులభంగా డబ్బు సంపాదించాలని ప్లాన్ చేశాడని డీసీపీ రేష్మి పెరుమాళ్ అన్నారు. తన సహచరుల ద్వారా ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి రప్పించాలని ప్లాన్ చేశాడని.. ఇందులో భాగంగా దీపక్ ద్వారా ఆర్టీసీ బస్సుల్లో గంజాయిని నగరానికి తెప్పించాడన్నారు. బస్సులో వచ్చిన గంజాయిని షేక్ ఫర్వేజ్ హైదరాబాద్‌లో రిసీవ్ చేసుకునేవాడని చెప్పారు. విశ్వసనీయ సమాచారం మేరకు గంజాయి తరలిస్తుండగా భవాని నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో షేక్ పర్వేజ్‌ను అరెస్ట్ చేశామని.. ముగ్గురు నిందితులను తదుపరి చర్యల నిమిత్తం భవాని నగర్ పోలీసులకు అప్పగించామని టాస్క్ ఫోర్స్ డీసీపీ రేష్మి పెరుమాళ్ తెలిపారు.

## కొత్త క్రిమినల్ చట్టాలు జూలై 1 నుంచి అమలు...

### కేంద్ర మంత్రి వెల్లడి



న్యూఢిల్లీ: మూడు కొత్త క్రిమినల్ చట్టాలు 'భారతీయ న్యాయ్ సంహిత', 'భారతీయ సురక్షా సంహిత', 'భారతీయ సాక్ష్య అభినయం' ఈ ఏడాది జూలై 1 నుంచి అమల్లోకి రానున్నట్టు కేంద్ర న్యాయ శాఖ సహాయమంత్రి (స్వతంత్ర హోదా) అర్జున్ మేఘ్వాల్ ఆదివారంనాడు తెలిపారు. ఐపీసీ, సీఆర్‌పీసీ, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌లలో మార్పు జరిగిందని, తగిన సంప్రదింపుల ప్రక్రియ, లా కమిషన్ నివేదిక ఆధారంగా మూడు చట్టాల్లోనూ మార్పులు చేశామని చెప్పారు. మూడు చట్టాలు కొత్త పేర్లతో అమల్లోకి వస్తాయని, ఈ చట్టాలకు సంబంధించి అన్ని రాష్ట్రాల్లోనూ తగిన శిక్షణ ఇస్తామని చెప్పారు. ఇందుకు అసవరమైన శిక్షణను బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ అందిస్తుందని చెప్పారు.జ్యుడిషియల్ అకాడమీలు, నేషనల్ లా యూనివర్శిటీలకు సైతం శిక్షణ ఉంటుందని, దేశంలో క్రిమినల్ జస్టిస్ వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేసేందుకు ఈ మూడు కొత్త చట్టాలు కీలకమని మంత్రి మేఘ్వాల్ తెలిపారు. కాగా, భారతీయ నాగరిక్ సురక్ష సింహత కింద నేరాల తీవ్రతను బట్టి పోలీసు కస్టడీని 15 రోజుల నుంచి 90 రోజులకు పొడిగించనున్నారు. భారతీయ న్యాయ సంహితలో 358 సెక్షన్లు (ఐపీసీలో 511 సెక్షన్లకు బదులుగా) ఉంటారు. బిల్లులో కొత్తగా 20 నేరాలను కూడా చేర్చారు. భారతీయ నాగరిక్ సురక్ష సంహితలో 532 సెక్షన్లు (సీఆర్‌పీసీలోని 484 సెక్షన్ల స్థానే) ఉంటాయి. 177 ప్రొవిజన్లను బిల్లులో మార్పు చేశారు. 9 కొత్త సెక్షన్లు, 39 సబ్ సెక్షన్లు చేర్చారు. భారతీయ సాక్ష్య అభియాన్‌లో 14 సెక్షన్లను మార్చడం, తొలగించడం జరిగింది. ఇందులో 170 ప్రొవిజన్లు (ఒరిజనల్ ప్రొవిజన్లు 167) ఉండగా, 24 ప్రొవిజన్లను మార్చారు. రెండు కొత్త ప్రొవిజన్లు, ఆరు సబ్ ప్రొవిజన్లు చేర్చగా, ఆరు ప్రొవిజన్లను బిల్లు నుంచి తొలగించారు. ముఖ్యమంగా మహిళలు, పిల్లలపై జరుగుతున్న నేరాలకు వ్యతిరేకంగా కట్టుదిట్టమైన మార్పులను కొత్త చట్టాల్లో తీసుకువచ్చారు.

## భాగ్యనగరంలో టాస్క్‌ఫోర్స్ అధికారుల సోదాలు..

### భారీగా మద్యం పట్టివేత

హైదరాబాద్: నగరంలో టాస్క్ ఫోర్స్ పోలీసుల తనిఖీలు నిర్వహించారు. ఈ సోదాల్లో నగరంలో ఇల్లీగల్‌గా బెల్ట్ షాపులు నడుస్తున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు గుర్తించారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పలు బెల్టుషాపులపై దాడులు నిర్వహించారు. కుల్సుంపురా, ఛత్రినాక, ముషీరాబాద్, కాచిగూడ పోలీస్ స్టేషన్ల పరిధిలో బెల్ట్ షాపులపై దాడులు చేశారు. 96.5 లీటర్ల విలువ చేసే 242 మద్యం బాటిళ్లను పోలీసులు సీజ్ చేశారు.ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. ఎక్సైజ్ యాక్ట్ కింద నిందితలును అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. అయితే వారిని పోలీసులు పలు కోణాల్లో విచారిస్తున్నారు. నిందితులకు అసలు మద్యం ఎక్కడ నుంచి వస్తుందనే విషయంపై వివరాలు సేకరిస్తున్నారు. నగరంలో ఇంకా ఏయే ప్రాంతాల్లో వారు గుట్టుచప్పుడు కాకుండా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారనే అంశంపై కూడా దృష్టి సారించారు. నిందితుల దగ్గరి నుంచి మరింత సమాచారం సేకరించిన తర్వాత వారికి మద్యం రవాణా చేసే వారిని కూడా అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నాయి.

## 40 వేల కోట్ల భారం: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉత్తర, దక్షిణ తెలంగాణ అని కొత్త నాటకానికి తెర తీస్తున్నారని మండిపడ్డారు. రామగుండంలో కాదని దామర చర్లలో విద్యుత్ ప్లాంట్ పెడతారా...? అని ధ్వజమెత్తారు. అక్కడ నెలకొల్పడంతో బొగ్గు తరలింపు ఆర్థిక భారం కాదా అని నిలదీశారు. ఆ విషయంలో కేంద్ర ప్రభుత్వం మీద ఆధారపడ్డారని మండిపడ్డారు. లేదంటే సోలార్ గురించి ఎందుకు ఆలోచించలేదని నిలదీశారు. గత పదేళ్ల హయాంలో కేసీఆర్ చేయని తప్పు లేదని.. ఇవే తప్పులు చైనాలో చేసి ఉంటే ఉరి తీసేవారని విమర్శించారు.వివిధ ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ చేసిన ఆలోచిన తప్పయ్యిందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు.. దాంతో రూ.40 వేల కోట్ల ఆర్థిక భారం పడిందని వివరించారు. దొంగే.. పోలీసులను బెదిరించినట్టు కేసీఆర్ తీరు ఉందని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్ ఏకపక్షంగా వాదిస్తున్నారని గుర్తుచేశారు. నరహింహా రెడ్డి నివేదిక ఏం ఇస్తారోననే భయం కేసీఆర్‌లో నెలకొందని పేర్కొన్నారు. అందుకే ఏకపక్షంగా వాదిస్తున్నారని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకల గురించి కేసీఆర్‌కు తెలుసు అన్నారు. ఆ విషయంలో అరెస్ట్ అవుతానని కేసీఆర్ ముందే ఊహించారని.. అందుకే గగ్గోలు పెడుతున్నారని మండిపడ్డారు.



# రాగంపేట గ్రామం లోని ప్రతీ ఎకరాకు నీళ్లు అందించాలి

### ఏమ్మార్పీఎస్ జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమార స్వామి



చొప్పదండి /కరీంనగర్,జూన్ 16 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని రాగం పేట గ్రామంలో చుట్టూ కాలువ ఉండి వేసవి సీజన్లో అధిక పంట నష్టం జరిగిందని, పంట ఎండిపోయిన మాకు సరైన సమయంలో నీళ్లు వదలక ఆనాటి ఎమ్మెల్యే, పనికి రాని కాలువ వేసారని, . దాని నుండి నిరంతరం నీళ్లు రావాలి కానీ మాకు నీళ్లు రావని, ఆ పిల్ల కాలువ నుండి నిరంతరం నీళ్లు రావాలి, జాలు కాలువ ఉంటది కాని దానిలో వందలాది బావిలు దానిలో ఉంటాయి ఎవరు పర్మిషన్ ఇచ్చినరో తెలియదని ఎమ్మార్పీఎస్ జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి డిమాండ్ చేశారు.మా గ్రామంలో సుమారుగా దళిత భూములు 500 ఎకరాలు ఎస్సారెస్పీ ద్వారానే సాగు చేయబడును. నీళ్లు అందక లేక సాగు చేయక. భూమినీ అమ్ముదామని అంటే నీళ్ల సౌకర్యం లేదని తక్కువ రేటు అంటున్నారు ఆ కాలువకు ఎమ్మెల్యే గానీ ఎంపీ గాని వాళ్ల నిధులనుండి ఆ కాల్వకు గేట్లు వేయించ గలరని నిరంతరం ఎస్సారెస్పీ గేట్లు ఎత్తగానే పొలాలలో నీళ్లు ఉండేటట్టు నీరు రావాలి. లేదంటే పిల్ల కాలువ ద్వారా ఎంత దోపిడీ చేశారో ఆర్టీఐ ద్వారా తెల్పుకుంటామని కుమార స్వామి అన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైంది

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ



చొప్పదండి/ కరీంనగర్, జూన్ 16 (అక్షరం న్యూస్ )

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారానికి వచ్చి ఆరు నెలలు గడుస్తున్న ప్రజా సమస్యలు నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ఎద్దేవా చేశారు. ఈ సం దర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనేక హామీలతో అధికారానికి వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క సమస్యను కూడా పూర్తిస్థాయిలో పరిష్కరించకుండా మాయ మాటలతో కాలం గడుపుతున్న ప్రభుత్వం ముఖ్యంగా రైతుల ధరణి సమస్యతో చాలామంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు రాక ఆందోళన పడుతుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం మాటలే తప్ప ఆచరణలు అమలు కనబడుటలేదు ఆరు గ్యారంటీలో ఒకటైన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తాం అని చెప్పినటువంటి ప్రభుత్వం అనేక ప్రభుత్వ పాఠశాలల గదులను పరిశుభ్రపరిచే స్వీపర్లు లేక అటెండర్లు లేక అనేక పాఠశాలలు ఉన్నాయని,అసలు అటెండర్లు ఉన్నారా లేరా విషయాన్ని ఉన్నత అధికారులతో సమీక్ష జరపకుండా నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి స్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది తక్షణమే అటెండర్లు లేనటువంటి పాఠశాలలో అటెండర్లను భర్తీ చేయాలి పాఠ్యపుస్తకాలు పంపిణీలో మాజీ ముఖ్యమంత్రి మాజీ విద్యా శాఖ మంత్రి ఫోటోలు ఉన్నటువంటి పుస్తకాలను తనిఖీ చేయకుండా పంపిణీ చేయడంలో విద్యార్థులపై ఎంత ప్రేమ ఉందో రాష్ట్ర ప్రజలకు కనబడుతుందని, గత ప్రభుత్వం పేదవారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మాణం చేసిన వాటిని ఆలస్యం చేయకుండా తక్షణమే పంపిణీ పంపిణీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ప్రభుత్వం ను డిమాండ్ చేశారు

# తల్లి దండ్రులు స్వర్గస్తులైన అమ్మాయికి విద్య ఫౌండేషన్ ఆర్థిక సహాయం



చొప్పదండి /కరీంనగర్,జూన్ 16( అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని ఆర్నకొండ గ్రామంలో నివసిస్తున్న మ్యాకల ప్రవళిక అనే బి ఫార్మసీ రెండవ సంవత్సరం చదువుతున్న అమ్మాయి విద్యా ఫౌండేషన్ ను సహాయం కోరారు.ఈ అమ్మాయికి తల్లిదండ్రులు ఇద్దరు స్వర్గస్తులైనారు.తాత నానమ్మ వద్ద ఉంటుంది.ఈ అమ్మాయి పదవ తరగతి కస్తూర్బా స్కూల్ లో 10 /10 %+రూా% సాధించింది ఇంటర్మీడియట్ లో 920 మార్కులు,ఎంసెట్ లో పది వేల లోపు ర్యాంక్ తో, బీ.ఫార్మసీ లో ఫ్రీ సీటు వచ్చింది హాస్టల్ ఫీజు మాత్రం కట్టవలసి ఉంది. కానీ కట్టలేని పరిస్థితి ఉంది కాబట్టి సహాయం కొరకై విద్య ఫౌండేషన్ ను సంప్రదించగా ఫౌండషన్ సభ్యులు ఆర్నకొండకు వారింటికి వెళ్లి విచారించి వారు చెప్పినవి నిజమేనని నిర్ధారించి వారికి ఆర్థిక సహాయం చేయడానికి హామీ ఇచ్చారు.. దాతల సహకారంతో 36,155 రూపాయలు సేకరించి ఇచ్చినారు..గత సంవత్సరం కూడా 355,02 రూపాయలు ఇచ్చినారు. ఈ కార్యక్రమం లో విద్య ఫౌండేషన్ చైర్మన్ పచ్చునూరి తిరుపతి,అమ్మాయి వాళ్ళ బాబాయి రామకృష్ణ ,ఫౌండేషన్ సభ్యులు పైడా మహేష్,కటుకం నారాయణ, తాటిపెల్లి శివ,మహేశుని మల్లేశం,సామల వెంకటేష్,వల్లాల జగన్,దాసరి మునిందర్.తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి



చొప్పదండి /కరీంనగర్,జూన్ 16 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలోని రైతు వేదికలో రైతుల మండల స్థాయి విస్తృత సమావేశంలో జిల్లా అధ్యక్షులు వర్ణ వెంకట రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ పంట విత్తె సమయం ఆసన్నమైన సందర్భంలో నాణ్యమైన విత్తనాలు సబ్సిడీ రూపంలో అందేలా చూడాలనీ కోరారు అదేవిధంగా నకిలీ విత్తనాలను ఎప్పటికప్పుడు అరికట్టాలని,ధరణి సమస్యల్లో లోటుపాట్లను సవరించి రైతులకు కొత్త పాసుబుక్కులు వెంటనే మంజూరు చేయాలని తెల్పినారు..ప్రభుత్వం పంట రుణాలను సకాలంలో అందించాలని,పూర్తి రుణమాఫీ చేయాలని, గతంలో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని, పంట భీమా చెల్లించి రైతు ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లారైతు సంఘం నాయకులు నూనె. శేఖర్, మండల సంఘం నాయకులు గుర్రం రమణారెడ్డి, గుర్రం రవీందర్ సత్తు తిరుపతి , పెద్ది వీరేషం, నిట్టు శ్రీనివాస్, పిట్టల వెంకటేష్, ధరవేణి మల్లేశం,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

# చక్రిక న్యూట్రిషన్ వెల్‌నెస్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి /కరీంనగర్,జూన్ 16 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలోని నల్లాల రాజేందర్ ఏర్పాటు చేసిన చక్రిక నూట్రిషన్ వెల్‌నెస్ సెంటర్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజుల్లో తగ్గని రోగాలతో సతమతమవుతున్న సమయం లో ఈ ప్రొడక్ట్ సర్వ రోగాలకు ఒకటే పరిష్కారం గా రేనాటాస్ నోవా పనిచేస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో నల్లాల.రాజేందర్ ,గంగాదర మాజీ జడ్పీటీసీ సత్తు కనకయ్య, రేనాటాస్ వెల్ నెస్ ఎగ్జిక్యూటివ్ కే.నారాయణ రావు, మాజీ సర్పంచ్ బాపురెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ మనోహర్,శ్రీకాంత్ ,గయాసుద్దీన్ సర్, చాంద్ పాషా,ఆగిరెడ్డి పాల్గొన్నారు.

# ఆత్మీయంగా ఆత్మీయ సమ్మేళనం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 16/ అక్షరం న్యూస్ : శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు సందడి చేశారు. 2007-2008 పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థులు దాదాపు 16 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని ఆలింగనం చేసుకుని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వారు స్థిరపడ్డ రంగాలు, అనుభవాలను మిత్రులతో పంచుకున్నారు. పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నిండాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. నాడు తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సత్కరించుకున్నారు. ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. గత 18 సంవత్సరాల క్రితం తాము పదో తరగతి వరకు ఈ పాఠశాలలో చదివామని అప్పటి మధుర స్మతులు, తీపి సంఘటనలు గుర్తుకు వస్తున్నాయని, వాటిని నెమరు వేసుకొని ఆనందిస్తున్నామని ఆ కలయిక తమకు గర్వకారణంగా ఉందని వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నిర్వహించడం తమకెంతో ఆనందాన్ని ఇచ్చిందని, ఈనాటి కలయిక మరపురానిదని వారు పేర్కొన్నారు. విద్యా బోధన చేసిన గురువులకు భక్తితో ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్ పడమటి శ్రీధర్ రెడ్డి, జెడ్ పి హెచ్ ఎస్ ప్రిన్సిపాల్ కిషన్ నాయక్, ఉపాధ్యాయులు నిరంజన్ , అశోక్ కుమార్, మల్లయ్య, నర్సింహా చారీ, ఇస్మైల్, కృష్ణ మూర్తి , ప్రసన్న లక్ష్మి, లోహాలక్ష్మి, జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టూ డస్క్ సేవలు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జూన్ 16 /అక్షరం న్యూస్ : వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టూ డస్క్ సేవలు నిర్వహించారు. సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకూ సేవలలో భాగంగా భద్రాచలం రామాలయంలో శ్రీరామ కోటి లేఖన వేదికను ముఖ్య అతిధి వాలేటి శ్రీనివాస గుప్త ప్రారంభించారు. అనంతరం స్థానిక శ్రీ సరస్వతి శిషు మందిర్ లో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ కో ఆర్డినేటర్ బండారు నరసింహ రావు, ఆర్ సి విశ్వనాధ్ గుప్తా, జెడ్ సి రేపాక శ్రీనివాస్, ఆర్య వైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు చారుగుళ్ల శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు తోకల నాగేశ్వరావు, కార్యదర్శి అద్దంకి మూర్తి తదితరులు పాల్గొన్నారు.


# వైద్యాధికారుల నిర్లక్ష్యంతో రెచ్చిపోతున్న ప్రైవేట్ హాస్పిటల్‌ల దందా..?






- అధికారులు పట్టించుకోకపోవడంతో అడ్డగోలుగా బిల్లులు వేస్తున్న వైనం
- ఇదేమని అడిగితే బెదిరింపులు, దౌర్జన్యాలు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 16/ అక్షరం న్యూస్ : వైద్యాధికారుల నిర్లక్ష్యంతో ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు రెచ్చిపోతున్నాయి. ఎలాగైన వచ్చిన రోగిని క్యాష్ చేసుకోవాలనే ఆలోచనే తప్ప నాణ్యమైన వైద్యాన్ని అందించి రోగుల ప్రాణాలను కాపాడాలనే ఆలోచన ఎవరూ చేయడం లేదు. ఈ సమస్య రాజేంద్రనగర్ పరిధిలో విపరీతమైంది. అధికారులు ప్రైవేట్ ఆసుపత్రులను పట్టించుకోకపోవడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటలా ఉందని స్థానికులు అంటున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్లో రోగుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని ఓ హాస్పిటల్ ఆక్రమ దందా నిర్వహిస్తుంది. అవసరం లేని టెస్టులు చేస్తూ అడ్డగోలుగా డబ్బులు దండుకుంటున్నారు. డిశ్చార్జ్ చేయాల్సిన సమయం దాటినా డిశ్చార్జ్ చేయకుండా అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారు.



వివరాల ప్రకారం.. అత్తాపూర్ లోని జోయ్ హాస్పిటల్ లో వైద్యం కోసం వస్తున్న రోగుల వద్ద నుంచి అడ్డగోలుగా డబ్బులను వసూలు చేస్తున్నారు. ఇదేమని అడిగితే వాగ్వాదానికి దిగడమే కాకుండా బెదిరింపులకు సైతం పాల్పడుతున్నారు. ఇటీవల ఆసుపత్రిలో చేరిన ఓ రోగికి ఆసుపత్రి నుంది చేదు అనుభవం ఎదురైంది. ఆసుపత్రికి వైద్యం నిమిత్తం వచ్చిన రోగికి అనవసరపు టెస్టులు చేయించారు. వైద్యం పూర్తయిన తరువాత



డిశ్చార్జ్ చేయాలని డాక్టర్ సూచించినా ఇన్సూరెన్స్ క్లైమ్ కాలేదు, ఆగాలని గంటల తరబడి ఆసుపత్రిలోనే కూర్చొబెట్టుకుంటున్నారు. అడిగితే క్లైమ్ కాలేదని చెప్పి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కాలయాపన చేశారు. మధ్యాహ్నం వరకు సైతం బిల్లు కలిపి వేయడం గమనార్హం. చివరికి బిల్లు క్లైమ్ కాలేదని తెలిపి సదరు రోగి వద్ద డబ్బులు వసూలు చేశారు. దీంతో యాజమాన్యాన్ని ఈ విషయంపై ప్రశ్నిస్తే ఎదురుదాడికి దిగారు. రోగి కుటుంబీకులతో వాగ్వాదంకు దిగారు. దీంతో చేసేది లేక రోగి డబ్బులు చెల్లించాడు. ఇలా ప్రతి రోగి విషయంలోనూ జోయ్ ఆసుపత్రి డబ్బులు దండుకోవడమే లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నారు. ఈ మేరకు అధికారులు చొరవ చూపి వైద్యాధికారులు ఇలాంటి ఆసుపత్రులపై కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యుత్ సమస్య వచ్చినప్పుడు అధికారులు అందుబాటులో లేరని రాష్ట్రంలో శాశ్వత పరిష్కారం చూపేందుకు గ్రామసభలు నిర్వహించాలి...

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మంత్రి భట్టి విక్రమార్క





ఖమ్మం/ తల్లాడ జూన్ 16 (అక్షరంన్యూస్)

విద్యుత్ సమస్య వచ్చినప్పుడు అధికారులు అందుబాటులో లేరని రాష్ట్రంలో కొన్నిచోట్ల వింటున్నట్లు, వీటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు గ్రామసభలు నిర్వహించాలని నిర్ణయించినట్టు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉపముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ రాష్ట్రంలో ఎవరికి, ఏ ప్రాంతంలోనైనా విద్యుత్ సమస్య ఎదురైనప్పుడు 1912 నెంబర్ కు ఉచితంగా ఫోన్ చేయవచ్చని తెలిపారు. కాల్ సెంటర్ కు ఫిర్యాదు అందిన వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. ఫిర్యాదులు అన్ని ఆన్లైన్ లో రికార్డు అయి ఉంటాయని వివరించారు. ఎవరికైనా ఆరోగ్య సమస్య వచ్చినప్పుడు 108 అంబులెన్స్ కు ఏ విధంగా అయితే ఫోన్ చేస్తారో, విద్యుత్ సమస్య వచ్చినప్పుడు 1912 ఫోన్ చేయాలని డిప్యూటీ సీఎం కోరారు. విద్యుత్ రంగ పరిస్థితిపై ప్రభుత్వం ఏర్పడగానే అసెంబ్లీలో వాస్తవ పరిస్థితులను శ్వేత పత్రం ద్వారా చర్చకు పెట్టామన్నారు. సభలోని సభ్యులంతా విద్యుత్ అంశంపై మాట్లాడారన్నారు. గత ప్రభుత్వ విద్యుత్ శాఖ మంత్రి కోరిన వెంటనే సభా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి పారదర్శకత ఉండేందుకు న్యాయ విచారణకు ఆదేశిస్తున్నట్టు ప్రకటించారన్నారు. ఈ విషయాలన్నీ అసెంబ్లీలో రికార్డు అయి ఉన్నాయి, ఎవరైనా వెళ్లి చూసుకోవచ్చు అని ఆయన తెలిపారు. న్యాయవిచారణ జరగాలని నాటి విద్యుత్ శాఖ మంత్రి కోరగా, ఆ పార్టీ నేతలే కక్ష సాధింపు ధోరణి అంటున్నారన్నారు. విచారణకు ఆదేశించడం వరకే ప్రభుత్వం పని ఆ తర్వాత విచారణకు ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ధరణి సమస్యలపై నిర్ణయం తీసుకుంటామని గతంలోనే చెప్పినట్లు, దానిపై కమిటీ కూడా వేసామని, ఆ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా అందరి అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత అందరి అభిప్రాయాలను ప్రజల ముందు పెడతామని డిప్యూటీ సీఎం అన్నారు. దీనికి సంబంధించి సంపూర్ణంగా, పారదర్శకంగా ఉండేలా, ప్రజలకు జవాబుదారీగా ఉండేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామన్నారు.కార్యక్రమం లో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెనకటేశ్వర రావు, ఎస్.ఇ. ట్రాన్స్ కో సురేందర్, పి. ఆర్. ఎస్.ఇ. చంద్రమౌళి, ఇ.ఇ. వెంకటరెడ్డి, కె. వి. కె శ్రీనివాస్, తహసీల్దార్ పూర్ణ చందర్, ఎపిడిఓ రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ ఇన్చార్జి పిఒగా బాధ్యతలు స్వీకరించిన జితేష్ వి పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జూన్ 16 /అక్షరం న్యూస్ : సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం ఇన్చార్జి ప్రాజెక్టు అధికారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బాధ్యతలు స్వీకరించారు ఆదివారం నాడు మధ్యాహ్నం పిఓ ఛాంబర్ లో ఇన్చార్జి ఐటీడీఏ పీవో గా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ 2016 ఐఏఎస్ బ్యాచ్ కి చెందిన నేను సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేశానని, అర్బన్ ప్లానింగ్ లో మాస్టర్ డిగ్రీ పొందానని పూణే ముంబైలో ప్రైవేటు కంపెనీలో కొంతకాలం పాటు పనిచేశానని తొలిసారి సంగారెడ్డి ట్రైని కలెక్టర్గా ఉద్యోగంలో చేరానని, అనంతరం ఏడాది పాటు నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించాలని, 2021 సెప్టెంబర్ మూడవ తేదీన కామారెడ్డి జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించానని ఆయన అన్నారు. నా యొక్క తండ్రి విశ్వనాథ పాటిల్ ఆర్మీలో పనిచేసే రిటైర్ అయ్యారని నా యొక్క తల్లి రత్నమాల మరియు నా శ్రీమతి పాటిల్ శారద గృహిణిలు అని నాకు ఒక కుమారుడు రాఘవ ఉన్నాడని ఆయన అన్నారు. భద్రాచలం ఇన్చార్జి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా ఈరోజు బాధ్యతలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఐటీడీఏ ఇన్చార్జి పిఒగా బాధ్యతలు స్వీకరించడానికి వచ్చిన జితేష్ వి పాటిల్ ను ఆర్డీవో దామోదర్ రావు ఐటిడిఏ యూనిట్ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.ఏజెన్సీ ఏరియాలోని గిరిజన గ్రామాలలో ని ఆదివాసి గిరిజనులకు నా యొక్క సేవలను తప్పనిసరిగా అందిస్తానని, ఏజెన్సీ ఏరియాలలో గిరిజనుల కోసం సేవలందిస్తున్న అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అందరి సహకారంతో నా యొక్క విధులను సమర్థవంతంగా నిర్వహించి గిరిజనుల అభివృద్ధి కొరకు కృషి చేస్తానని, గిరిజన అభివృద్ధి కోసం పనిచేస్తున్న మనం బాధ్యతగా విధులు నిర్వహించి గిరిజనులకు సేవ చేయడంలో అందరం ముందుండాలని, ముఖ్యంగా విద్యా, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తానని ,ఐటీడీఏ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వహించి గిరిజనులకు మరింత సేవలు అందించాలని అన్నారు.

ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయుచున్న యూనిటీ అధికారులు సిబ్బంది విధుల పట్ల మాత్రం చాలా బాధ్యతగా నిర్వహించాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇన్చార్జి పి ఓ గా వీధులలో జాయిన్ అయిన పిఓ కు భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, యూనిట్ అధికారులు, సిబ్బంది చిరు సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ డి ఆర్ డి ఓ విద్యాచందన డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ఎస్ ఓ సురేష్ బాబు ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్ ఏ టి డి వో నర్సింగ్ రావు డిఎస్ఓ ప్రభాకర్ రావు జేడీఎం హరికృష్ణ టి ఏ శ్రీనివాస్ మేనేజర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఐ టి డి ఏ ప్రాజెక్టుఅధికారి ,ప్రతీక్ జైన్ బదిలీ నిలుపుదల చేయాలి...

ఆదివాసీ సంక్షేమపరిషత్ డివిజన్ కమిటీ, భద్రాచలం డివిజన్ కమిటీ..



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 16 /అక్షరం న్యూస్ : మా ఆదీవాసీల మనసెరిగి అభివృద్ధి పదంలో నడిపించే సహృదయం కలిగిన ప్రాజెక్టు అధికారులు బహుఅరుదుగా వస్తుంటారు. అలా మా ఆదీవాసీ సంస్కృతిని అవగాహన చేసుకుని మాకు అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రతీక్ జైన్ గార్ని బదిలీచేయడం ఎంతోభాధాకరమైన విషయం. ముఖ్యంగా పిఓ రాజకీయనాయకుల వత్తిడికి లొంగకుండా ఎంతో హూందాతనంతో ఆదీవాసీ వాస్తవ సమస్యలను గుర్తించి నిర్ణయాలు తీసుకోవడం వలన ఆదీవాసీ అభివృద్ధి ఒక గాడిలోపడుతున్న సమయంలో బదిలీ చేయడం వలన వారు ఆదీవాసీజాతి మేలుకోరి చేస్తున్న అభివృద్ధి పదకాలకు ఆటంకం కలిగే ప్రమాదముంటుందని ఎక్కువశాతం ఆదీవాసీలు కలత చెందుతున్నారు. కనీసం ప్రాజెక్టు అధికారి ని కలెక్టర్ గానైనా మాజిల్లాకు కేటాయిస్తే భాగుంటుందని ఆరకంగానైనా మాకు మేలుచేసిన వారౌతారని ఆదీవాసీ సమాజం కోరుకుంటుంది. ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ నాయకులు అధ్యక్షుడు సోంది మల్లుదొర కన్వీనర్ రేసు ఆదినారయణ మూర్తి ప్రధాన కార్యదర్శి తిరుపతి రావు కార్యదర్శి శ్యామల గోవింద్ మురళి పెనుబల్లి గంగరాజు తదితరులు

# ఉద్యమకారులకు న్యాయం చేయండి ఐలయ్య యాదవ్ వినతిపత్రం





ఓదెల/పెద్దపల్లి జూన్ 16(అక్షరం న్యూస్)

జిల్లా కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ , పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దూదిళ్ళ శ్రీధర్ బాబు ని మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు సీతక్క ని , పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు ని , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని మరియు పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి బొకే అందజేసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలని కోరిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ దాకా తొలి , మలిదశ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు అందరికీ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ 250 గజాల ఇంటి స్థలాన్ని అందరికీ వర్తింపచేయాలనికేవలం ఎఫ్ఐఆర్ ఉన్న వాళ్ళకి కాకుండా ఉద్యమాన్ని ఉవ్వెత్తిన లేపి నష్టపోయిన ఉద్యమకారులను కూడా గుర్తించి అందరికీ న్యాయం చేయాలని కోరారు . తెలంగాణ రాష్ట్రం వస్తేనే మన నీళ్లు , నిధులు , నియామకాలు మనకు వస్తాయని తమ జీవితాలను త్యాగం చేసి ఉద్యమంలో 13 ఏళ్లు అన్ని పక్కన పెట్టి కేవలం తెలంగాణ రాష్ట్రం కోసమే పని చేశామని అన్ని రకాలుగా నష్టపోయి జీవితాలే భారంగా ఉద్యమకారులు అందరు బతుకుతున్నారని వారి బ్రతుకులు చూసిన ఎసిసి అగ్ర నాయకురాలు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ గారు మేనిఫెస్టోలో ఉద్యమకారుల గురించి ఆలోచించి వారికి భూమి , పెన్షన్ ఇస్తామని చెప్పడం హర్షణీయమని చెప్పారు ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం ఒక కమిటీ వేసి ప్రభుత్వం నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు ఉద్యమకారుల పూర్తి సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని అసెంబ్లీ ఎన్నికల సమయంలో వేల మంది ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీని అధికారంలో తీసుకురావడానికి కృషి చేశారని గుర్తు చేశారు ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ,సీఎం రేవంత్ రెడ్డి మీదనే ఉద్యమకారులు అందరూ ఆశలు పెట్టుకున్నారని వెంటనే ప్రభుత్వం ఉద్యమకారుల గురించి ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు

ఈ కార్యక్రమంలో కట్కూరి సుధాకర్ , పెంచాల మల్లయ్య , కందుల సదాశివ , రౌతు సందీప్ , పల్లె కొమరయ్య , మాడ భాస్కర్ , బుర్ర స్వరూప , ఎండి రహీం , రజ్వీరగౌడ్ ,మూల మల్లేశం , రాం తదితరులు పాల్గొన్నారు...

# పెండింగ్ లో ఉన్న తుని కాకు బోనస్ చెల్లించాలి

- పోడు పట్టా రాని భూములకు పోడుపట్టాలు అందించాలి
- తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎంపీ డా., మీడియం బాబురావు డిమాండ్




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 16/ అక్షరం న్యూస్ :పట్టణం లో జరిగిన తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశం సోయం జోగారావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబు రావు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న తునక బోనస్, మరియు పోటు భూములు పట్టాలు రానివారికి త్వరగా మంజూరు చేయాలని అన్నారు, ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నో ఏళ్ల నుంచి వతునికాకు బోనస్ కొంత తమందికి మాత్రమే పరిమితం అయిందని గుర్తు చేశారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొన్ని గ్రామాలలో పొడుభూములు సర్వే చేసి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు, ఏజెన్సీలో విద్యా వైద్యం మెరుగైన సదుపాయం కల్పించాలని అన్ని గ్రామాల్లోవిద్య నూతన భవనాలు పెండింగ్ లో ఉన్నాయని త్వరగా పనులు ప్రారంభించి విద్యా సంవత్సరంలో ఆటంకాలు జరగకుండా ఉండాలని అన్నారు, గ్రామాల్లో వైద్య బృందాలు పర్యటించి ముందస్తు గా మెడికల్ క్యాంపులు నిర్వహించి అన్ని గ్రామాల రక్తపరీక్ష నమూనాలు సేకరించి మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి గుర్తు చేశారు, ఈ సమావేశంలో నూతన జిల్లా కార్యదర్శిగా కారం పుల్లయ్య నీ, జిల్లా అధ్యక్షులు గా గౌరీ నాగేశ్వరరావు ను, జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, రాష్ట్ర కమిటీ సభ్యులు సున్నం గంగా, మరో రాష్ట్ర కమిటీ సభ్యులు మడివి రమేష్, జిల్లా కోశాధికారి సోయం జోగారావు, సహాయ కార్యదర్శి కుంజా శ్రీను, ఉపాధ్యక్షులు ఉపాయం నరసింహారావు, మడకం గోవింద్, కారం నరేష్, మడకం సతీష్, పెనుబలి నానారావు, పూనెం నరసింహారావు, ఇంకా తదితరులు పాల్గొన్నారు,

# ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు



ఏ ఎస్ పి పారితోష్ పంకజ్

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 16 /అక్షరం న్యూస్ : ప్రశాంత వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలని భద్రాచలం ఏ ఎస్ పి పారితోష్ పంకజ్ అన్నాకు. ఆదివారం స్థానిక ఏ ఎస్ పి కార్యాలయంలో బక్రీద్ పండుగ సందర్భంగా మత పెద్దలతో ఆయన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ..... భద్రాచలం ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రశాంత వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలని ప్రజలను కోరారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్, హిందు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు...

# మానవత్వం చాటుకున్న భద్రాద్రి జిల్లా నూతన కలెక్టర్ ..





భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 16/ అక్షరం న్యూస్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శనం అనంతరం తిరిగి వెళుచుండగా లక్ష్మం పురం క్రాస్ రోడ్ మరియు సారపాక మధ్యలో రోడ్ యాక్సిడెంట్ జరగగా ఆయన మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి క్షతగాత్రులను స్వయాన ఆయనే వారికి వెంటనే సహాయం అందజేసి అందుబాటులో అంబులెన్స్ లేకపోతే తాను ప్రయాణం చేసే వెహికల్ లో క్షతగాత్రులను ఎక్కించి భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ కి ఫోన్ చేసి వారిని ఆసుపత్రికి పంపించినారు. డ్యూటీలో జాయిన్ అయిన రోజే ప్రజలపై తమ బాధ్యతను ఈ విధంగా తెలియజేసిన కలెక్టర్ ని పలువురు కొనియాడుతున్నారు

## మోడీ ప్రచారం చేసిన చోటల్లా విజయం

**ప్రజలకు మహావికాస్ అఘాడి నేతల కృతజ్ఞతలు**



ముంబై,జూన్16 (అక్షరంన్యూస్): మహారాష్ట్రలో ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష 'మహా వికాస్ అఘాడి' కి మద్దతు తెలిపిన ప్రజలందరికీ కూటమి నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఎంవీఏ నేతలు శరద్ పవార్, ఉద్ధవ్ థాకరే, పృధ్వీరాజ్ కపూర్ సంయుక్తంగా శనివారంనాడు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎక్కడైతే రోడ్‌షోలు, ర్యాలీలు నిర్వహించారో అక్కడ తాము గెలిచామని ఈ సందర్భంగా శరద్ పవార్ అన్నారు. ఎంవీఏకు అనుకూలంగా రాజకీయ వాతావరణాన్ని మోదీ సృష్టించారని, అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో

భారతీయ జనాతా పార్టీకి, ఎన్డీయేకు గట్టి దెబ్బ తగిలిన మూడు రాష్ట్రాల్లో మహారాష్ట్ర ఒకటి. 2022 జూన్‌లో శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీల్లో చీలికలు ఏర్పడి, చీలిక గ్రూపులు బీజేపీతో చేతులు కలిపి అధికారంలోకి వచ్చిన అనంతరం మహారాష్ట్రలో జరిగిన తొలి ఎన్నికలు ఇవే కావడం విశేషం. ఈ ఎన్నికల్లో బీజేపీ కేవలం 9 సీట్లు గెలుచుకుంది. 2019లో బీజేపీ 23 సీట్లతో విజయకేతనం ఎగురవేసింది. ఎన్నికల కమిషన్ డాటా ప్రకారం, మోదీ ప్రచారం చేసిన మెజారిటీ సీట్లలో ఎన్డీయే ఈసారి విజయం సాధించడంలో విఫలమైంది. మహారాష్ట్రలోని 18కి పైగా లోక్‌సభ స్థానాల్లో మోదీ ప్రచారం చేశారు. వాటిలో 15 సీట్లలో ఎన్డీయే ఓటమి చవిచూసింది. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోనూ 'మహా వికాస్ అఘాడి' కలిసే పనిచేస్తుందని శివసేన (యూబీటీ) నేత ఉద్ధవ్ థాకరే శనివారంనాడు జరిగిన మీడియా సంయుక్త సమావేశం లో తెలిపారు. ఇటీవల ముగిసిన ఎన్నికల్లో బాసటగా నిలిచిన సిటిజన్ గ్రూపులు, వివిధ యూట్యూబ్ ఛానెళ్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనను వదిలి వెళ్లిన వారిని తిరిగి పార్టీలోకి తీసుకునేది లేదని కూడా ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత పృధ్వీరాజ్ చవాన్ మాట్లాడుతూ, తమ కూటమిలో ఎక్కువ-తక్కువలు లేవని, ప్రతి అసెంబ్లీ సీటును పరిగణనలోకి తీసుకుని సీట్ల షేరింగ్‌పై నిర్ణయాలు తీసుకుంటామని, ఇప్పటికే ప్రాథమిక చర్చలు జరిపామని చెప్పారు.

## త్రిసూరులో స్వల్ప భూ ప్రకంపనలు

తిరువనంతపురం,జూన్16( (అక్షరంన్యూస్) కేరళలోని త్రిసూర్‌లో శనివారం ఉదయం 8:15 గంటలకు స్వల్పంగా భూమి కింపించింది. 3.0 తీవ్రతతో భూకంపం నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ పేర్కొంది. నాలుగు సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చినట్లు త్రిసూర్ జిల్లా అధికారులు తెలిపారు. అయితే, నష్టం లేదా గాయాలకు సంబంధించి ప్రస్తుతానికి రిపోర్టులు లేవు. దేశంలో భూకంప కార్యకలాపాల పర్యవేక్షణ కోసం భారత ప్రభుత్వ నోడల్ ఏజెన్సీ అయిన ఎన్ సిఎస్ , భూకంప కేంద్రం అక్షాంశం 10.55 ఔ , రేఖాంశం 76.05 ఇ వద్ద ఏడు కిలోమీటర్ల లోతుతో ఉందని 'చీ' వేదికలో పోస్ట్ చేసింది. ఇదిలావుండగా, కున్నంకుళం, ఎరుమపెట్టి, పజాంజీ ప్రాంతాలు, పాలక్కాడ్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర జియాలజీ డిపార్ట్‌మెంట్ అధికారులు, ఇతరులు సంఘటనపై మరింత అధ్యయనం చేయడానికి ఆ ప్రాంతాలకు వెళ్లారు.

## పార్టీకి వెన్నుపోటు పొడిచినవారిని తిరిగి తీసుకోను

**షిండే వర్గానికి హెచ్చరిక చేసిన ఉద్ధవ్ థాక్రే**



ముంబై,జూన్16((అక్షరంన్యూస్)

మహారాష్ట్ర మాజీ సీఎం, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే కీలక వ్యాఖ్యలు చేశారు. తనను వీడిన వారిని తిరిగి పార్టీలోకి తీసుకోబోనని తెలిపారు. సీఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన వర్గానికి ఈ మేరకు మెసేజ్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో శనివారం ఆ కూటమి నేతలు సమావేశమయ్యారు. ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, కాంగ్రెస్ నేత పృథ్వీరాజ్ చవాన్, కూటమిలోని ఇతర సీనియర్ నేతలతో పాటు ఉద్ధవ్ ఠాక్రే కూడా మీడియాతో మాట్లాడారు. ఏక్‌నాథ్ షిండే శిబిరంలోని శివసేన నాయకులను వెనక్కి తీసుకునే అవకాశాన్ని ఆయన తోసిపుచ్చారు. 'నన్ను విడిచిపెట్టిన వారిని పార్టీలోకి తిరిగి తీసుకోను' అని స్పష్టం చేశారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ప్రతిపక్ష కూటమి కలిసి పోటీ చేస్తుందని ఉద్ధవ్ ఠాక్రే తెలిపారు. ాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే తమ పోరాటమని చెప్పారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వం మాదిరిగా మారిందని అన్నారు. ఈ ప్రభుత్వం ఎంతకాలం కొనసాగుతుందో చూడాలని వ్యాఖ్యానించారు. తమ ఎంవీఏ ప్రభుత్వాన్ని మూడు చక్రాల రిక్షాగా దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారని, ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పరిస్థితి కూడా అలాగే ఉందని ఉద్ధవ్ ఠాక్రే విమర్శించారు.

# టియుడబ్ల్యుజె రాష్ట్ర మహాసభలకు ఆహ్వాన కమిటీ ఎన్నిక...









**అధ్యక్షులుగా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్**

**ప్రధాన కార్యదర్శిగా వనం ,కోశాధికారిగా ఏనుగు, సలహాదారుడిగా కె రాంనారాయణ**

ఖమ్మం/ తల్లాడ జూన్ 16 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈనెల19.20వ తేదిల్లో రెండు రోజుల పాటు ప్రతిష్టాత్మకంగా జరగనున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టియుడబ్ల్యుజె %-%ఐజెయు) రాష్ట్ర మూడవ మహాసభలకు ఆహ్వాన కమిటిని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు,సామాజికవేత్త కూరపాటి ప్రదీప్, ప్రధాన కార్యదర్శిగా టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,కోశాధికారిగా టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు,సలహాదారుడిగా టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె రాంనారాయణలతోపాటు జిల్లాకు చెందిన టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా,రాష్ట్ర నాయకులు,ప్రముఖ జర్నలిస్టులు,ట్రేడ్ యూనియన్ నేతలు మొత్తం 150మందితో ఈ కమిటిని ఎన్నుకున్నారు ఈ కమిటీలో టియుడబ్ల్యుజె జిల్లా నాయకులు కే రవింద్ర శేషు,నర్వనేని వెంకట్రావ్,మాటేటి వేణుగోపాల్, నల్లజాల వెంకట్రావ్,సామినేని మురారీ,మైసపాపారావు,ఖదీర్,ఆవుల శ్రీనివాస్,కనకం సైదులు,మామిడాల భూపాల్,గోగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మహేందర్,మైనోద్దీన్,నామపురుషోత్తం,శివానంద,జనార్ధనాచారి,కె.వి,చెరుకుపల్లి శ్రీనివాస్,ఏలూరి వేణుగోపాల్ రావు,కళ్యాణ్,అలస్యం అప్పారావు,జకీర్, కమటం శ్రీనివాస్ ,జిల్లా ,నగర కమిటి సభ్యులు ,ఎలక్ట్రానిక్ మీడియా, వీడియోజర్నలిస్ట్ యూనియన్ ,ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ నేతలు,పలు ట్రేడ్ యూనియన్ నేతలు తదితరులు ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర మహాసభలకు రెండు పర్యాయాలు అతిధ్యం ఇచ్చిన ఖమ్మ జిల్లా,తెలంగాణ ఏర్పాటు తరువాత తొలిసారిగా రాష్ట్ర మూడవ మహాసభకు మరోసారిఅతిధ్యం ఇవ్వబోతుంది.రాష్ట్ర డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావుతోపాటు మీడియా అకాడమి చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి,ఎంపిలు రేణుకచౌదరి, రామసహాయం రఘురాంరెడ్డి,వద్దిరాజు రవిచంద్ర,డాక్టర్ పార్ధసారధి రెడ్డి,మాజీ ఎంపి నామ నాగేశ్వర్ రావు,ఎమ్మెల్సీతాతామధు,జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజు,నగర మేయర్ పునుకొల్లు నిరజ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు,తానా మాజీ అధ్యక్షులు జయశేఖర్ తాళ్ళూరి ,ఐజెయు నాయకులు బల్విందర్ సింగ్ జమ్ము, ఎస్ ఎన్ సిన్హా, దేవులపల్లి అమర్, ఎం ఏ మాజీద్, వై నరేందర్ రెడ్డి, డి సోమసుందర్, కల్లూరి సత్యనారాయణ, అలపాటి సురేశ్ కుమార్, నగునూరి శేఖర్,కె విరాహత్ అలీ తదితర నాయకులు పాల్గొంటారు.

### 8 సబ్ కమిటీల ఏర్పాటు

రాష్ట్ర మహాసభల విజయవంతం కోసం పలువురు సీనియర్ జర్నలిస్టులతో 8 కమిటీలను ఏర్పాటు చేసినట్లు జిల్లా టియుడబ్ల్యుజె (ఐజెయు) అధ్యక్ష ,కార్యదర్శులు వనం వెంకటేశ్వర్ల,ఏనుగు వెంకటేశ్వర్ రావు తెలిపారు.వాటి వివరాలు ఇలా ఉన్నాయి.ఫూడ్ కమిటీ కన్వీనర్ గా సామినేని మురారీ,వసతుల కమిటీ కన్వీనర్ గా మాటేటి వేణుగోపాల్,ప్రోటోకాల్ కమిటి కన్వీనర్ గా నర్వనేని వెంకట్రావ్,ఫైనాన్షియల్ కమిటి కన్వీనర్ గా ఏనుగు వెంకటేశ్వర్ రావు, కో కన్వీనర్లుగా వనం వెంకటేశ్వర్లు, మాటేటి వేణుగోపాల్, ప్రచార కమిటి కన్వీనర్ గా మైసపాపారావు,మెమోంటోస్ అండ్ గిఫ్ట్ కమిటి కన్వీనర్ గా నల్లజాల వెంకట్రావ్,మీడియా కమిటి కన్వీనర్ గా మోహినోద్దీన్ ,కో కన్వీనర్ గా నామ పురుషోత్తం,రవాణ కమిటి కన్వీనర్ గా చెరుకుపల్లి శ్రీనివాస్ నియమితులయ్యారు.ప్రతి కమిటీలో అయిదుగురు నుంచి 8మంది సభ్యులు ఉన్నారు.ఆయా కమిటీలు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు క్రిషి చేస్తున్నాయి.జిల్లాకు విచ్చేసే ప్రతినిధులకు ఏలాంటి లోటుపాట్లు లేకుండా చక్కని అతిధ్యం ఇచ్చేందుకు కమిటీలు చురుకుగా పనిచేస్తున్నాయి.

# బెడిసి కొట్టిన కాంగ్రెస్ ముక్త భారత్ !

న్యూఢిల్లీ,జూన్16(అక్షరంన్యూస్)

కాంగ్రెస్ ముక్త భారత్ అంటూ మోడీ చేసిన ప్రకటన..బూమరాంగ్ అయ్యింది. తొలుత ఈ నినాదంతో కొందరు ఆనందించారు. నిజమే ...వారసత్వ రాజకీయం ఎందుకులే అని ప్రజలు అనుకున్నారు. కానీ మోడీ పిలుపునకు అనుగుణంగా పాలన చేయలేకపోయారు. ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ..ముందుకు సాగివుంటే కాంగ్రెస్ ముక్త భారత పనిచేసివుండేది. కానీ మోడీ కేవలం కాంగ్రెస్‌ను బూచిగా చూపి, సమస్యల పరిష్కారం లో పూర్తిగా విఫలం అయ్యారు. అంతేగాకుండా గతంకన్నా దుర్లభంగా జనం బతుకులు మార్చారు. గతరెండు పర్యాయాలు గెలిచేసరికి ఇక తనకు తిరుగులేదని భావించారు. ఆర్‌ఎస్‌ఎస్‌ను కూడా దూరం పెట్టారు. పార్టీలో సీనియర్లను ముందే తొక్కిపెట్టారు. రాహులన్‌ను వ్యక్తిగతంగా టార్గెట్ చేశారు. కేసులు పెట్టించి నానా ఇక్కట్లకు గురి చేశారు. విపక్ష సిఎంలను అరెస్ట్ చేయించారు. విపక్ష పార్టీల నేతలనే టార్గెట్ చేసి ఇడి, ఐటి కేసులతో వేధించారు. వెరసి మొన్నటి ఎన్నికల్లో మోడీ ఓ రకంగా చెప్పాలంటే ఓటమి పాలయ్యారు. ఇప్పుడు బలపరుస్తున్న ఎన్‌డిఎ నేతలు ప్లేట్ ఫిరాయిస్తే కచ్చింతంగా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది. వారణాసిలో మా చెల్లి ప్రియాంకను నిలిపివుంటే..మోడీ ఓడిపోయేవారని రాహుల్ చేసిన వ్యాఖ్యలు అక్షరాల నిజం. అక్కడ ప్రియాంక నిలిచివుంటే పరిస్థితి మరోలా ఉండేది. రాహుల్ ఎక్కడా విజయం సాధించలేరని సాక్షాత్తు మోడీయే ప్రచారం చేసినప్పటికీ రాహుల్ గాంధీయే ప్రధాన ప్రతిపక్ష నాయకునిగా ఇప్పుడు మోడీకి దీటుగా నిలబడ్డారు. గత పదేళ్ల కాలంలో ఏకచ్ఛత్రాధిపత్యం వహించిన ఎన్‌డిఎ ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో విపక్షాల గొంతు వినిపించకుం డా, చర్చకు అవకాశం ఇవ్వకుండా కర్రపెత్తనంతో వ్యవహరించి బుల్‌డోజ్‌లా దూసుకుపోయింది. ఈ నేపథ్యంలో గత లోక్‌సభలో బిల్లులు ప్రవేశపెట్టి ఏకపక్షంగా పాస్ చేయించుకున్నారు. ఎన్‌డిఎ మందబలం తో ఆమోదం పొందగలిగాయి. కొన్ని ప్రాంతీయ పార్టీలు భయంతో మద్దతు ఇచ్చాయి. ఇదంతా విపక్షాల గొంతు వినిపించకుండా చేసినవే నన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అలాంటి దూకుడు పని చేయదని మోడీ గుర్తించాలి. తన వైఫల్యాలే కాంగ్రెస్‌కు ఊపరి పోశాయని గుర్తించాలి. అవతలి పక్షం ఇప్పుడు బలంగా ఉంది. ఎన్‌డిఎ పసక్షాల ఎంపిలంతా తలచుకుంటే మోడీ ఖేల్ ఖతమని గుర్తించాలి. పార్లమెంట్ అంటేనే ప్రజల సమస్యలపై చర్చించడం అన్న విధానానికి తూట్లు పొడిచారు. వాజ్‌పేయ్, అద్వానీల హయాంలో పార్లమెంటులో ప్రజాస్వామ్య బద్ధంగా చర్చలు సాగేవి. బిల్లులపై చర్చించేవారు. ఎందుకు బిల్లుల అవసరముందో చెప్పే వారు. కానీ మోడీ పదేళ్ల ప ఆలనలో ఒక్క బిల్లుపైనా చర్చించలేదు. వచ్చేనెల పార్లమెంట్ సమావేశాల్లో ఇక మోడీ ద్వయం హుందాగా వ్యవహరించి, విపక్షాలకు చర్చ చేసే అవకాశం ఇవ్వాలి. తమ పాతపద్ధతులను, వాసనలు వదులుకుని పార్లమెంట్‌కు రావాల్సి ఉంటుంది. సభలో ఏకాభిప్రాయంతో ఆచితూచి ముందుకెళ్లక తప్పదు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ముందు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల సమస్యలు, రైతుల సమస్యలు సవాలుగా ఉంటున్నాయి. వీటిని పరిష్కరించవలసి ఉంటుంది. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, పశ్చిమ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలను పీడిస్తున్న వ్యవసాయ సంక్షోభం కేంద్రం పరిష్కరించడం తక్షణ కర్తవ్యం. వ్యవసాయ రంగంలో అనుభవం సంపాదించిన శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధిశాఖల మంత్రిగా కేంద్రం నియమించి మంచి పనిచేశారు చౌహాన్ మధ్యప్రదేశ్‌లో వ్యవసాయ రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించగలిగారు. కేంద్రం కీలకమైన శాఖలను తన పాత మంత్రులకే అప్పగించి సంకీర్ణంలో భాగస్వాములైన మిత్ర పక్షాలకు మొక్కుబడి శాఖలిచ్చి బుజ్జగించింది. మిత్ర పక్షాలు కూడా దీనికి కట్టుబడక తప్పడం లేదు. ప్రాధాన్యమైన శాఖల కోసం మిత్రపక్షాలు డిమాండ్ చేసే అర్హత ఉన్నప్పటికీ, తమ మీద ఉన్న ఒత్తిళ్ల కారణంగా ఈ పార్టీలన్నీ కేంద్రసాయం కోసం ఆధారపడక తప్పడం లేదు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఆంధ్రను ఆర్థిక అవసరాలు తీవ్రంగా ఉన్న దశలో స్వీకరిస్తున్నారు. రాజధాని నిర్మాణానికి, పథకాల అమలుకు కేంద్రం ఆర్థిక చేయూత తప్పనిసరి ఇక బీహార్ సిఎం నితీశ్ కుమార్ పరిస్థితి కూడా ఇంతే. బీహార్ రాష్ట్రం కూడా అనేక పథకాలకు ఆర్థిక సాయం కోసం కేంద్రం వైపు చూస్తోంది. మోడీ కూడా ఈ అవకాశాలను కాదనలేరు. కొత్త ప్రభుత్వం మనుగడ సాగించడానికి ఎప్పటి కప్పుడు ఏకాభిప్రాయ సాధనే అత్యవసరమవుతుంది. నోట్ల రద్దు, వ్యవసాయ బిల్లుల అమలు కోసం అప్పుడు పార్లమెంట్‌లో అంతగా చర్చ సాగలేదు. యూనిఫారం సివిల్ కోడ్, లేదా వన్ నేషన్, వన్ ఎలక్షన్ వంటి వివాదాస్పద అంశాలు సులభంగా చర్చకు రాలేదు. ఇప్పుడు విపక్షాల బలం గట్టిగానే ఉంది. ప్రధాని మోడీ పార్లమెంట్‌లో ఏ బిల్లుపైనా ఆమోదం సాధించాలంటే చర్చించి ఏకాభిప్రాయం సాధించడం కానీ లేదా స్థాయీ సంఘానికి పరిశీలనకు పంపించడం కానీ చేయక తప్పదు. అలాగే ఎన్‌డిఎ పక్షాలను కాదని అడుగు వేసే పరిస్థితి లేదు. అందువల్ల ఆచితూచి అడుగేయాలి. అలాగే ఇప్పుడంతా రాజీ రాజకీయాలు నడుస్తు న్నాయి. నేతలు తమ రాజకీయ వ్యూహాలకు పదను పెడుతున్నారు. ఒకప్పుడు ప్రతిపక్ష రాజకీయాలలో కీలక పాత్ర పోషించడంతో పాటు, ఎన్డీఏలో కూడా కీలక భాగస్వామిగా ఉండి, వాజపేయి ఏడేళ్లపాటు ప్రధానిగా ఉన్న సమయంలో ఎన్డీఎ కన్వీనర్‌గా ఉన్న చంద్రబాబు నాయుడు ఇప్పుడు రాజకీయంగా బలపడ్డార నే చెప్పాలి. జాతీయ స్థాయిలో బిజెపి చతికిలపడడంతో చంద్రబాబుకు కలసి పనిచేసే అవకాశం దక్కడం గమనార్హం. దీంతో మోదీ మళ్లీ ప్రధాని కావడంతో ఆయన ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్నారు. ఓ రకంగా చెప్పాలంటే చంద్రబాబు జాతీయ రాజకీయాల్లో మళ్లీ అడుగు పెట్టారనే చెప్పాలి. నితీశ్ కుమార్, చంద్రబాబు, చిరాగ్ పాశ్వాన్, అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిండేలు బలంగా ఉన్నారు. ఈ కారణంగా మోడీ దేశహితం కోసం, ప్రజాసంక్షేమం కోరి నిర్ణయాలు తీసుకోవాలి. ఉమ్మడి నిర్ణయాలే అసవరం అవుతాయి. కలసి సాగాల్సిన సమయంలో పార్లమెంటులో ప్రజాస్వామ్యయుతంగా ఉండాల్సిందే.స్థానిక పరిస్థితులను బట్టి కాంగ్రెస్, బీజేపీతో సర్దుబాటు చేసుకోవడం ప్రాంతీయ పార్టీలకు కొత్త కాదు. అయితే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఏర్పడ్డ టిడిపిని కాంగ్రెస్‌తో జతకట్టేందుకు గతంలో చంద్రబాబు వెనకాడ లేదు. అయితే ఇక్కడ బిజెపి కూడా తన రాజకీయ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాజకీయాలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడున్న పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వ సహకారం లేకుండా ముందుకు కదలని పరిస్థితి ౹్రభుత్వానికి ఉంది. ప్రాంతీయ పార్టీలు రాష్ట్రాల అవసరాల కోసం ఎవరితోనైనా జతకడతారు. అందువల్ల మోడీ జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది.

# కల్కి కల నెరవేరడానికి చాలా సమయమే పట్టింది







## ట్రైలర్‌కు ఆదరణతో డైరెక్టర్ ఆశ్విన్ ఆనందం

హైదరాబాద్,జూన్16 అక్షరంన్యూస్)

కల నెరవేరడానికి చాలా సమయం పట్టిందన్నారు దర్శకుడు నాగ్ అశ్విన్ .ఆయన దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898 ఏడీ'. జూన్ 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా విడుదలైన ఈ సినిమా ట్రైలర్ విశేషమైన ప్రేక్షకాదరణ దక్కించుకొని లక్షల వ్యూస్‌తో ట్రెండింగ్‌లో ఉంది. దీనిపై దర్శకుడు మాట్లాడుతూ.. ఎమోషనల్‌గా ఉందన్నారు. 'ఈ ట్రైలర్ రిలీజ్ అయిన సందర్భంగా నా మనసు భావోద్వేగానికి గురవుతుంది. పురాణాలు, సైన్స్ రెండింటిపై నాకు ఆసక్తి ఎక్కువ. ఈ రెండింటిని కలిపి సినిమా తీయాలని ఎన్నో ఏళ్ల క్రితం అనుకున్నాను. మా ఆర్టిస్టులందరి సాయంతో మైథాలజీకి సైన్స్‌ను జోడించి 'కల్కి 2898 ఏడీ' తెరకెక్కించాను. టీమ్ అద్భుతమైన ప్రతిభ, అంకిత భావం వల్లే ఇది సాధ్యమైంది. నా కలని సాకారం చేసుకోవడానికి చాలా సమయం పట్టింది. చిత్రబృందమంతా ఎంతో కష్టపడి పని చేసింది. తెలుగు ప్రేక్షకులతో పాటు. దేశంలోని వారంతా దీన్ని చూసి గర్వపడతారు' అని నాగ్ అశ్విన్ తెలిపారు. తాజాగా విడుదలైన 'కల్కి' ట్రైలర్ రికార్డు స్థాయిలో వ్యూస్‌ను సొంతం చేసుకుంది. హిందీ భాషలో 24 గంటల్లోనే 14 మిలియన్ల వ్యూస్‌ను సాధించింది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్‌గా మారింది. త్వరలోనే ట్రైలర్2ను విడుదల చేయనున్నారని జోరుగా ప్రచారమవుతోంది. సినిమాలోని కీలక సన్నివేశాలతో రెండు ట్రైలర్లు కట్ చేశారని.. త్వరలోనే రెండో దాన్ని రిలీజ్ చేయనున్నారని వార్తలు వస్తున్నాయి. అలాగే మరో వారంలో ఫస్ట్ సింగిల్ కూడా రానున్నట్లు టాక్ వినిపిస్తుంది. ఇందులో పలు భాషలకు చెందిన అగ్ర నటీనటులు భాగం కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్‌కు జోడిగా దీపికా పదుకొణె నటిస్తుండగా.. దిశా పటానీ, అమితాబ్ బచ్చన్ , కమల్ హాసన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## పోలీసులు మెదక్ పట్టణం లో శాంతి భద్రతలు కాపాడండి



అక్షరంన్యూస్)పోలీసులు నిష్పక్షపాతం గావ్యవహరించాలి అనియు మెదక్ పట్టణంలో శాంతి భద్రతలను ఎప్పటికప్పుడు కాపాడాలని ఆదివారం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు పోలీసులకు సూచించారు. శనివారం అల్లరి మూకలు సృష్టించిన దాడులను తెలుసుకొని, మెదక్ పట్టణ క్యాంప్ కార్యాలయానికి మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు హుటాహుటిన చేరుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాతా నల్లపోచమ్మ బండ్ల కార్యక్రమంతో పాటు, సోమవారం జరిగే బక్రీద్ పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలకు ఎమ్మెల్యే రోహిత్ రావు విజ్ఞప్తి చేశారు.ఏలాంటి అవాంఛనీయ దుర్ఘటనలు జరగకుండా, పోలీసులు నిరంతరం గస్తీ ఖాయాలని ఆయన ఆదేశించారు. అల్లరి మూగల దాడుల పట్ల మెదక్ ఎమ్మెల్యే విచారాన్ని వ్యక్తపరిచారు. ప్రజలకు ఎలాంటి సమస్య రాకుండా పోలీసులు నిష్పక్షవాతం గా వ్యవహరించి మెదక్ ప్రజలందరికీ న్యాయం చేయాలని ఆయన సూచించారు

## జోయాలూక్కాస్ లో ప్రత్యేక తగ్గింపు ధరలు..!

అక్షరంన్యూస్)





జోయాలూక్కాస్ బంగారు నగల షోరూం లో కష్టమర్ల కోసం ప్రత్యేక డిస్కౌంట్ లు ఏర్పాటు చేసినట్లు కర్నూలు షోరూం మేనేజర్ లిగేష్ తెలిపారు. అన్ని బంగారు అభరాణల పై మేకింగ్ చార్జీల పై డిస్కౌంట్ ఉండడంతో షోరూం లో కష్టమర్లతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి రెగ్యులర్ కష్టమర్లతో డిస్కౌంట్ బ్రోచర్ ను ఆవిష్కరించారు. అన్ని అభరణాలపై జూన్ 14వ తేదీ నుంచి జూలై 14వ తేదీ వరకు మేకింగ్ చార్జీలపై 50 శాతం డిస్కౌంట్ ఏర్పాటు చేసినట్లు నిర్వహకులు తెలిపారు. ఈఅవకాశాన్ని కష్టమర్ల సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమాంలో షోరూం మేనేజర్ లిగేష్, రాజశేఖర్ రెడ్డి, కష్టమర్లు డాక్టర్ మహాబూబ్ బాష,రాధ తదితరులు పాల్గొన్నారు.

## మోసగాళ్లకు మోసగాడు..వందసార్లు చూశా

**నటుడు మహేశ్ బాబు సరదా సంభాషణ**

హైదరాబాద్,జూన్16 అక్షరంన్యూస్)

తేజ దర్శకత్వంలో నేను నటించిన 'నిజం' నాకెంతో నచ్చిన సినిమా. అలాంటి గొప్ప చిత్రాన్ని నాకు అందించినందుకు దర్శకుడు తేజకు థ్యాంక్స్ చెప్పాలి. 'నిజం' చేసినందుకు ఇప్పటికీ గర్వపడుతుంటాను' అని మహేష్ బాబు అన్నారు. సుధీర్‌బాబు హీరోగా జ్ఞానసాగర్ ద్వారక తెరకెక్కించిన చిత్రం 'హరోం హర' జూన్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అడివి శేష్, విశ్వక్‌సేన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకలో మహేశ్ బాబుతో మాట్లాడిన ఫోన్ రికార్డును సుధీర్‌బాబు ప్లే చేశారు. అందులో సుధీర్ అడిగిన పలు ప్రశ్నలకు మహేశ్ సమాధానమిచ్చారు.

నాన్న నటించిన 'మోసగాళ్లకు మోసగాడు'. ఆ సినిమాను వందసార్లు చూసుంటాను. నాకు చాలా ఇష్టమైన చిత్రం అది అని మహేశ్ బాబు అన్నారు. 'హరోంహర' ట్రైలర్‌లో నువ్వు చాలా కొత్తగా ఉన్నావ్. ఇలాంటి కథ ఇప్పటివరకు రాలేదనిపించింది అని మహేశ్ సరదాగా చెప్పుకొచ్చారు.ఇక సుదీర్‌బాబు మాట్లాడుతూ 'అడివి శేష్ నాకు స్ఫూర్తి. తన తలరాతను తానే రాసుకున్నాడు. సినిమా కథల విషయంలో చాలా మంది అభిప్రాయాలు తీసుకుని మార్పులు చేసుకుంటారు. ఈ రోజుల్లో ఒక హీరోకు మరో హీరో సపోర్ట్ చేసుకోవాలి. ఏ సినిమా ప్రీరిలీజ్ అయినా విశ్వక్‌సేన్ హాజరవుతారు. అది తనలో ఉన్న గొప్ప లక్షణం. 'హరోంహర'లో నేను సుబ్రహ్మణ్యం పాత్రలో కనిపిస్తాను. ఇది మంచి విజయం సాధిస్తుంది.




దీని కోసం చాలా మంది కష్టపడ్డారు. ఇప్పటి వరకు తెలుగు ఇండస్ట్రీలో ఇలాంటి కథతో ఏ సినిమా రాలేదు. నన్ను ఇలాంటి పాత్రలో చూడాలని మా మావయ్య కృష్ణ గారు కోరుకున్నారు. ఆయన ఉంటే ఆనందించేవారు. నిర్మాతలు ఎక్కడా రాజీ పడలేదు. సినిమా చూశాక ప్రతి ఒక్కరూ సుబ్రహ్మణ్యంలా ఫీలవుతారు. ముఖ్యంగా హీరో మహేశ్ బాబుకు థ్యాంక్స్ చెప్పాలి. ట్రైలర్ చూశాక చాలా సపోర్ట్ చేశారు. ఆయనతో సినిమా తీయాలంటే రెండేళ్లు పడుతుంది. ఈ గ్యాప్‌లో నేను మీ ముందుకు వచ్చి అలరిస్తాను. ఆయన ఇచ్చినంత కిక్ ఇవ్వకపోవచ్చు గానీ.. కచ్చితంగా మీ అందరికీ వినోదాన్ని పంచుతాను' అని అన్నారు.

## బాలకృష్ణ, బోయపాటి కాంబినేషన్

**బాలయ్య జన్మదినం సందర్భంగా స్పెషల్**

హైదరాబాద్,జూన్ 16 అక్షరంన్యూస్)ఇండస్ట్రీలో కొన్ని కాంబినేషన్స్‌కు ప్రత్యేక అభిమానులుం టారు. అలాంటి వాటిలో ఒకటి బాలకృష్ణ- బోయపాటిల కాంబో. వీళ్లిద్దరి సినిమా వస్తుందంటే మాస్ ప్రేక్షకులకు పండగే. గతంలో వీళ్లిద్దరు కలిసి చేసిన 'సింహ', 'లెజెండ్', 'అఖండ'.. మూడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు నాలుగోసారి ఈ మాస్ కాంబో రిపీట్ కానుంది.బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో ఆయనకు విషెస్ వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో బోయపాటితో సినిమాను అధికారికంగా ప్రకటించారు. 14రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట దీని నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రానికి బాలయ్య కూతురు తేజస్విని కూడా నిర్మాతగా వ్యవహరించడం గమనార్హం. 2021లో ప్రేక్షకుల ముందుకొచ్చిన 'అఖండ' బాలయ్య కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌ల జాబితాలో చేరింది. దీనికి సీక్వెల్ ఉంటుందని బోయపాటి గతంలో చెప్పిన విషయం తెలిసిందే. 'అఖండ'నా లేదంటే కొత్త సినిమానా అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఇటీవల ఈ సీక్వెల్ గురించి బోయపాటి మాట్లాడుతూ.. ఎన్నికల హడావిడి పూర్తయ్యాక 'అఖండ2' పై అధికారిక ప్రకటన ఉంటుంది. 'అఖండ'లో పసిబిడ్డ.. ప్రకృతి.. పరమాత్మ.. కాన్సెప్ట్‌లనే చూపించాం. దీని సీక్వెల్‌లోనూ సమాజానికి కావాల్సిన ఓ మంచి విషయం ఉంటుంది. దైవత్వం మనందరిలో ఒక భాగం. దాన్ని తెరపై చూపిస్తే ప్రేక్షకులు ఆదరిస్తారు' అని తెలిపారు. ఇప్పుడు ఎన్నికల హడావిడంతా అయిపోయింది కాబట్టి దీని గురించే ప్రకటన చేశారా అని సినీ ప్రియులు భావిస్తున్నారు. ప్రస్తుతం బాలకృష్ణ బాబీ దర్శకత్వంలో ఓ ప్రాజెక్ట్ చేస్తోన్న సంగతి తెలిసిందే. నేడు ఆయన బర్త్‌డే సందర్భంగా గ్లింప్స్‌ను విడుదల చేసి విషెస్ చెప్పింది. అందులో బాలయ్య మాస్ లుక్‌లో ఉన్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.

## నార్నె నితిన్ శ్రీ శ్రీ శ్రీ రాజావారు

హైదరాబాద్,జూన్ 16అక్షరంన్యూస్)

శ్రీ వేధాక్షర మూవీస్ పతాకంపై తీస ఎన్టీఆర్ బావమరిది నార్నె నితిన్ , సంపద హీరో హీరోయిన్లుగా శతమానంభవతి వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని అందించిన సతీష్ వేగేశ్నదర్శకత్వంలో ప్రముఖ నిర్మాత చింతపల్లి రామారావు నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్ టైనర్ శ్రీ శ్రీ శ్రీ రాజావారు. అన్ని కమర్షియల్ హంగులతో తెరకెక్కిన ఈ చిత్రం ఇటీవలే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని యూ సర్టిఫికెట్ పొందటంతో పాటు, సెన్సార్ సభ్యుల ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత చింతపల్లి రామారావు మాట్లాడుతూ.. ఈ చిత్రంలో అన్ని కమర్షియల్ అంశాలు ఉన్నాయన్నారు. అలాగే మా దర్శకుడు సతీష్ వేగేశ్న మంచి అభిరుచి ఉన్న డైరెక్టర్‌గా పేరుందని.. ఆయన ఈ చిత్రాన్ని రూపొందించిన విధానం ప్రతి ఒక్కరిని ఎంటర్ టైన్ చేస్తుందని అన్నారు. అలాగే మా సినిమా ఇటీవలే సెన్సార్ సభ్యుల ప్రశంసలతో జ ం సర్టిఫికెట్ పొందడం సంతోషంగా ఉందని.. చిత్రాన్ని త్వరలో విడుదల చేస్తామని అన్నారు. నార్నే నితిన్, సంపద, రావు రమేష్, నరేష్, రఘు కుంచె, ప్రవీణ్, రచ్చ రవి, సరయు, రమ్య, ప్రియ మాచిరాజు, భద్రం, ఆనంద్, జబర్దస్త్ నాగి తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: కైలాష్ మీనన్, కెమెరా: దాము నర్రావుల, ఎడిటర్: మధు, పాటలు: శ్రీమణి, పబ్లిసిటీ డిజైనర్: ఈశ్వర్, పి అర్ ఓ:బి. వీరబాబు, సమర్పణ: రంగాపురం రాఘవేంద్ర, మురళీ కృష్ణ చింతలపాటి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్:అఊ. ÷ఎ. శర్మ, రాజీవ్ కుమార్, నిర్మాతలు: చింతపల్లి రామారావు, ఎమ్.సుబ్బారెడ్డి, కథ,స్క్రీన్ ప్లే దర్శకత్వం: సతీష్ వేగేశ్న

# 500 కోట్లకు పైగా భూ కుంభకోణం

- కాస్తులో ఉన్నా రికార్డుల్లో పేర్లు తారుమారు
- కీసరలో 2006 నుంచి దళితుల పోరాటం
- తాజాగా సొంత సర్కారుపైనే వీహెచ్ ఆరోపణలు
- హాట్ టాపిక్‌గా కాంగ్రెస్ సీనియర్ నేత వ్యాఖ్యలు

హైదరాబాద్,జూన్16 ((అక్షరంన్యూస్)

కాస్తులో ఉండగానే రెవెన్యూ రికార్డుల్లో తమ పేర్లు తారుమారయ్యాయని, 94 ఎకరాల భూమిని రాగి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు ఫోర్జరీ సంతకాలతో రికార్డుల్లో నమోదు చేసుకొని దాదాపు రూ.500 కోట్లకు పైగా భూ కుంభకోణానికి పాల్పడ్డారని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసరలోని బాధిత దళితులు ఆరోపిస్తున్నారు.

మేడ్చల్, జూన్ 16(నమస్తే తెలంగాణ): కాస్తులో ఉండగానే రెవెన్యూ రికార్డుల్లో తమ పేర్లు తారుమారయ్యాయని, 94 ఎకరాల భూమిని రాగి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు ఫోర్జరీ సంతకాలతో రికార్డుల్లో నమోదు చేసుకొని దాదాపు రూ.500 కోట్లకు పైగా భూ కుంభకోణానికి పాల్పడ్డారని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసరలోని బాధిత దళితులు ఆరోపిస్తున్నారు. 2004 నుంచి రికార్డుల్లో ఉన్న తమ పేర్లు మారిపోవడంతో 2006 నుంచి భూమి కోసం పోరాడుతున్నా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై స్వయంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ వి.హన్మంతరావు మాట్లాడుతూ 'దళితుల భూమి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయడం లేదు' అని బహిరంగంగా ఆరోపించడం సర్వత్రా చర్చనీయాంశమైంది. కీసరలో 1981లో కౌలులో ఉన్న సర్వే నంబర్లు 179, 213, 174, 175, 176, 173లో 94.02 ఎకరాలను అప్పటి పట్టాదారైన రాగి కృష్ణారెడ్డి



10 మంది దళితులు పుంద్రు సాయన్న, కుంతల బాలయ్య, కుంతల పోచయ్య, నర్సయ్య, పుంద్రు నర్సయ్య, సాయన్న, మెరుగు సాయన్న, కుంతల బాలయ్య, తుడుం పోచయ్య, తుడుం ఆగయ్యకు 38-ఈ కింద ఇచ్చాడు. హైదరాబాద్‌కు సమీపంలో ఉండటంతో కీసరలో భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ క్రమంలో జీవో నం.1717 ద్వారా పుంద్రు నర్సయ్య, మెరుగు సాయన్న, శీలం సాయన్న, తుడుం ఆగయ్య, కుంతల బాలయ్యకు చెందిన భూమిని కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు ఫోర్జరీ సంతకాలతో 2004లో తమ పేరిట నమోదు చేసుకున్నారని, ఆ భూమిని ఇతరులకు విక్రయించి భూ కుంభకోణానికి పాల్పడ్డారని కౌలు రైతుల కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ఆ భూముల్లో హెచ్‌ఎండీఏ అనుమతుల మేరకు ఇండ్ల నిర్మాణాలు (విల్లా ప్రాజెక్ట్) కొనసాగుతున్నాయి.

### వీహెచ్ మాటలు చర్చనీయాంశం

కీసరలో దళితల భూమి విషయం కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి వచ్చినా స్పందించడం లేదని, భూమి వారసులైన 120 మంది దళితులకు న్యాయం జరగక రోడ్డుపై పడ్డారని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హన్మంతరావు తాజాగా సొంత ప్రభుత్వంపైనే ఆరోపణలు చేశారు. 'ఇందిరమ్మ ప్రభుత్వం అంటే ఇదేనా? దళితులకు పది రోజుల్లో న్యాయం జరగకుంటే ఆమరణ దీక్షకు దిగుతా' అని ఆయన చెప్పిన మాటలు మేడ్చల్ జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి. కాగా ఈ భూముల లే అవుట్‌కు 2010లోనే అనుమతులు వచ్చినట్టు అధికారులు స్పష్టం చేస్తున్నారు. లే అవుట్ అనుమతులు ఉన్నందునే ఇంటి నిర్మాణాలు కొనసాగుతున్నట్టు పేర్కొంటున్నారు. ప్రస్తుతానికి ఈ భూమిపై ఎలాంటి ఫిర్యాదులు రాలేదని చెబుతున్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూన్16 (((అక్షరంన్యూస్)



త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్తల అచంచలమైన భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందని అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెపుతోందని సీఎం అభిప్రాయపడ్డారు.

## జూలై 1 నుంచి కొత్త క్రిమినల్ చట్టాలు


న్యూఢిల్లీ: జూన్16 ((అక్షరంన్యూస్)



భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య.. పేర్లతో తీసుకొచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలు జూలై 1 నుంచి అమల్లోకి రానున్నాయని కేంద్ర మంత్రి అర్జున్ మేఘ్వాల్ తాజాగా ప్రకటించారు. ' కొత్త చట్టాలు దేశ ంలోని క్రిమినల్ న్యాయ వ్యవస్థకు అత్యంత కీలకం. నేర స్వభావాన్ని బట్టి సాధారణ నేరాల్లో పోలీస్ కస్టడీ 15 రోజుల నుంచి 90 రోజులకు పెరిగింది. అలాగే భారతీయ న్యాయ సంహితలో కొత్తగా 20 నేరాల్ని చేర్చాం' అని తెలిపారు.

## ఎత్తైన రైలు వంతెనపై ట్రయల్ రన్

న్యూఢిల్లీ, జూన్ 16((అక్షరంన్యూస్):



జమ్ము-కశ్మీర్‌కు కొత్త అందాలు తెచ్చిపెట్టే ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన చీనాబ్ రైల్వే వంతెన రాకపోకలకు సిద్ధమైంది. ఈ వంతెన నిర్మాణం పూర్తి కావడంతో దీనిపై ఆదివారం ఒక రైలు ఇంజన్‌ను నడిపి తొలి ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ వీడియోను రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ సామాజిక మాధ్యమంలో షేర్ చేశారు. కశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానించేందుకు ఇప్పటికే ఉధంపూర్-బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టును చేపట్టారు. అందులో భాగంగానే నదీ గర్భం నుంచి 359 మీటర్ల ఎత్తున చీనాబ్ నదిపై 1,315 మీదర్ల పొడవైన వంతెనను నిర్మించారు. చైనాలోని బెయిపాన్ నదిపై నిర్మించిన 275 మీటర్ల పొడవైన షుబాయ్ బ్రిడ్జి రికార్డును ఇది అధిగమించింది.

## ప్రశాంతంగా సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష

హైదరాబాద్,జూన్16((అక్షరంన్యూస్)



హైదరాబాద్ జిల్లాలో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మెహిదీపట్నం సంతోష్‌నగర్ కాలనీలోని సెయింట్ ఆన్స్ మహిళా పీజీ కళాశాలలో ఆదివారం జరిగిన పరీక్షా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. పరీక్ష కోసం చేసిన ఏర్పాట్లను, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ, పరీక్ష పారదర్శకంగా జరిగేందుకు సీసీ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి 11.30 వరకు జరిగిన పేపర్-1 పరీక్షకు 25,875 మంది హాజరు కాగా, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 4.30 గంటల వరకు జరిగిన పేపర్-2 పరీక్షకు 25,661 మంది హాజరయ్యారని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 19,492 మంది గైర్హాజరయ్యారని, కేవలం 56-57 శాతం మంది అభ్యర్థులు మాత్రమే పరీక్ష రాశారని తెలిపారు. జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా మాసబ్‌ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాన్ని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన పర్యవేక్షించారు.

## మూడు నిమిషాల్లో దోచేశారు

**సినిమాల్లో చూపించే దోపిడీలకు ఏమాత్రం తీసిపోని విధంగా అమెరికాలోని కాలిఫోర్నియాలో ఓ భారతీయ నగల దుకాణంలో దోపిడీ జరిగింది. దుండగులు కేవలం 3 నిమిషాల్లో దుకాణాన్ని దోచేశారు. ఈ నెల 12న అర్ధరాత్రి ఈ ఘటన జరిగింది.**

హైదరాబాద్,జూన్16 ((అక్షరంన్యూస్)

సినిమాల్లో చూపించే దోపిడీలకు ఏమాత్రం తీసిపోని విధంగా అమెరికాలోని కాలిఫోర్నియాలో ఓ భారతీయ నగల దుకాణంలో దోపిడీ జరిగింది. దుండగులు కేవలం 3 నిమిషాల్లో దుకాణాన్ని దోచేశారు. ఈ నెల 12న అర్ధరాత్రి ఈ ఘటన జరిగింది. పుణె కేంద్రంగా ఉన్న బాధిత పీఎన్ జ్యువెల్లర్స్ తన వెబ్‌సైట్‌లో పేర్కొన్న కథనం ప్రకారం.. సుమారు 20 మంది ముసుగు దొంగలు ఈ దోపిడీకి పాల్పడ్డారు. షాపునకు కాపలాగా ఉన్న ఒక్క గార్డును భయపెట్టి, అద్దాల ద్వారం పగులకొట్టి వారు షాపులోకి ప్రవేశించారు. వెంటనే షోరూం అంతా వ్యాపించి డెస్కుల అద్దాలను సుత్తులతో పగులగొట్టి అందినకాడికి నగలను సంచుల్లో గబగబా వేసుకొని పరారయ్యారు. వారికి ఆ ప్రాంతం గురించి బాగా తెలిసినట్టు అనిపిస్తున్నదని స్థానిక మీడియా పేర్కొంది. అయిదుగురు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## టీమిండియా హెడ్ కోచ్‌గా గంభీర్ ఫిక్స్..

హైదరాబాద్,జూన్16 ((అక్షరంన్యూస్)



భారత జట్టు పురుషుల జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ ఎంపిక దాదాపు ఖాయమైనట్లు తెస్తోంది. దీనిపై ఈ నెల ఆఖరులోగా బీసీసీఐ అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుత కోచ్ రాహుల్ ద్రవిడ్ పదవీ కాలం అమెరికా, వెస్టిండీస్ వేదికగా జరుగుతున్న టీ20 ప్రపంచకప్‌తో ముగియనుంది. అయితే జూలై 1 నుంచి టీమిండియా కొత్త కోచ్ బాధ్యతలను గంభీర్ స్వీకరించే చాన్స్ ఉంది.ఈ పదవి కోసం రికీ పాంటింగ్, స్టీవెన్ ఫ్లెమింగ్, జయవర్దనే, జస్టిన్ లాంగర్ వంటి దిగ్గజాలు పోటీపడినా.. బీసీసీఐ మాత్రం గంభీర్‌వైపే మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. టీ20 ప్రపంచకప్ ముగిసిన తర్వాత టీమిండియా జింబాబ్వే, శ్రీలంక పర్యటనలకు వెళ్లనుంది. జులై 6 నుంచి 14 వరకు జరిగే జంబాబ్వే పర్యటనలో భారత్ 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. ఇక గంభీర్ కొత్త కోచ్‌గా బాధ్యతలు చేపడితే జింబాబ్వే సిరీస్‌తో అతడి విధులు మొదలవుతాయి.

## తెలంగాణలో ఐదురోజులు వానలు..

**ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ**

హైదరాబాద్,జూన్16 ((అక్షరంన్యూస్)

తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. అలాగే, ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈ నెల 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని వివరించింది.



## శుభకార్యం జరగాల్సిన ఇంట్లో విషాదం

- శుభకార్యం జరగాల్సిన ఇంట్లో విషాదం
- ఉరేసుకొని ప్రైవేట్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆత్మహత్య
- భర్త వేధింపులే కారణమంటూ కుటుంబ సభ్యుల ఆరోపణ

హైదరాబాద్,జూన్16 ((అక్షరంన్యూస్)

రెండు రోజుల్లో కూతురి 'సారీ ఫంక్షన్'ను తనకున్న స్థోమతకు తగ్గట్లు చేద్దామని అనుకున్నది ఆ తల్లి. తెలిసిన వారి దగ్గరి నుంచి రూ.80వేలు అప్పు తెచ్చింది. బంధువులు, తోటి ఉపాధ్యాయులకు, స్నేహితులను ఆహ్వానించింది. ఇంతలోనే ఆ తల్లి ఆత్మహత్య చేసుకోవడంతో ఆ ఇంట్లో విషాదం నెలకొన్నది. రెండు రోజుల్లో కూతురి 'సారీ ఫంక్షన్'ను తనకున్న స్థోమతకు తగ్గట్లు చేద్దామని అనుకున్నది ఆ తల్లి. తెలిసిన వారి దగ్గరి నుంచి రూ.80వేలు అప్పు తెచ్చింది. బంధువులు, తోటి ఉపాధ్యాయులకు, స్నేహితులను ఆహ్వానించింది. ఇంతలోనే ఆ తల్లి ఆత్మహత్య చేసుకోవడంతో ఆ ఇంట్లో విషాదం నెలకొన్నది. ఈ ఘటన మంచిర్యాల జిల్లా కేంద్రంలో శనివారం రాత్రి జరిగింది. మృతురాలి కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మందమర్రికి చెందిన మహేశ్, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హమాలీవాడకు స్నేహశీల 2010 లో ప్రేమ వివాహం చేసుకున్నారు.పెళ్లయిన కొద్దిరోజులకే వారి మధ్య గొడవలు జరిగాయి. మహేశ్ ఏ పని చేయపోవడంతో స్నేహశీల ప్రైవేట్ పాఠశాలలో టీచర్‌గా పనిచేసేది. ఆ తర్వాత మంథనిలో ఓ ప్రైవేట్ పాఠశాలను లీజుకు తీసుకొని భార్యభర్తలిద్దరూ నిర్వహించగా నష్టపోయారు. ప్రస్తుతం స్నేహశీల లక్సెట్టిపేట పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్నది. భర్త మద్యానికి బానిసై స్నేహశీలను అనుమానించడంతో పాటు తన ఇంటి వద్ద నుంచి డబ్బులు తీసుకరావాలని నిత్యం వేధించేవాడు. ఈ విషయంపై పలుమార్లు పోలీస్ స్టేషన్లో కూడా పంచాయితీలు జరిగాయి.ఈ క్రమంలో రెండు రోజుల్లో కూతురి ఫంక్షన్ కోసం తెచ్చిన డబ్బులు తనకు ఇవ్వాలని, ఫంక్షన్ అవసరం లేదని శనివారం గొడవ చేశాడు. దీంతో మనస్తాపంతో స్నేహశీల శనివారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు మంచిర్యాల పట్టణ ఎస్ఐ మహేందర్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మృతురాలికి కూతుళ్లు మనస్వీ, సమాఖ్య ఉన్నారు.

## లక్ష్మి గణపతి బెకరీ షాప్‌ని ప్రారంభించిన బిజెపి నేత రాణా ప్రతాప్ రెడ్డి



**వరంగల్ జిల్లా /నర్సంపేట డివిజన్ /జూన్ 16 అక్షరం న్యూస్:** ఖానాపురం మండలం రాగంపేట గ్రామానికి చెందిన మాద రాజు, వాంకుడోత్ ప్రవీణ్లు నర్సంపేట పట్టణం బస్ స్టాండ్ పక్కన ఏర్పాటు చేసిన నూతన లక్ష్మి గణపతి బేకరి షాప్ ని ప్రారంభించి,శుభాకాంక్షలు తెలియజేసిన లివరంగల్ జిల్లా బీజేపీ నాయకులు డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ బీజేపీ అధ్యక్షులు శీలం రాంబాబు, నర్సంపేట పట్టణ కౌన్సిలర్స్ జుర్రు రాజు యాదవ్, లునావత్ కవిత - వీరన్న, బోడా గొల్య నాయక్,నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు రాజు, సందీప్, ఇంచార్జీ రాధ కృష్ణా, సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, ఖానాపురం మండల నాయకులు రాధరపు అశోక్,వివిధ మోర్చల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు..

## ఆర్థిక సాయం



**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ జూన్ 16 అక్షరం న్యూస్ :** మండలంలోని మంగళ వారి పేట గ్రామంలో అనారోగ్య సమస్యతో బాధపడుతున్నా మారబోయిన శ్రీనివాస్ ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించిన రాణా ప్రతాప్ రెడ్డి వారి యొక్క మిత్ర బృందం (జనత ట్రస్ట్ తరుపున)ఖానాపురం మండలం మంగళవారిపేట గ్రామానికి చెందిన మారబోయిన శ్రీనివాస్ దాదాపు నెల రోజులుగా అనారోగ్య సమస్యతో యశోద హాస్పిటల్ చేరగా , అతని ఆరోగ్య బిల్లు ఎక్కువగా అయినవి. వారి కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితి అంతగా లేకపోవడంతో వారి గ్రామ పెద్దలు యువకుల ద్వారా వారి కుటుంబ సభ్యులు లివరంగల్ జిల్లా బీజేపీ నాయకులు డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డినీ కలిసి విషయం చెప్పగా వెంటనే స్పందించి, లిరాణా ప్రతాప్ రెడ్డి వారి మిత్ర బృందంతో(జనత ట్రస్ట్)లి కలిసి లి26,000/లి రూపాయలను జమ చేసి ఈ రోజు వారి నివాసానికి మిత్ర బృందంతో కలిసి వెళ్లి శ్రీనివాస్ ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపి , ఆర్థిక సహాయం అందచేసారు...ఈ కార్యక్రమంలో ఖానాపురం మండల బీజేపీ అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి జల్లి మధు, ఖానాపురం మండల నాయకులు రజినీకాంత్ రెడ్డి, హరి, అశోక్, నర్సంపేట పట్టణ బీజేవైఎం అధ్యక్షులు అచ్చ దయాకర్, నర్సంపేట మండల బీజేవైఎం అధ్యక్షులు ఆముదాల రమేష్ , బానోత్ రాజేందర్, కళ్యాణి గారు,కిరణ్, శ్యామ్ ,సతీష్ తదితరులు పాల్గొన్నారు...

## క్రీడలు యువతలో ఆత్మస్థైర్యానికి, మానసిక ఎదుగుదలకు పునాది

**- ఎస్ఐ శేఖర్ రెడ్డి**



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -16(అక్షరం న్యూస్ ):** నేటి ఆధునిక కాలం లో యువత అంతర్గత ఆటలు, చరవాణి లకు బానిసలైన నేపథ్యంలో పోతుగల్ గ్రామ యువత ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి క్రీడా స్ఫూర్తి తో పాటు యువత లో ఆత్మస్థైర్యం మానసిక ఎదుగుదలకు పునాదిగా నిలుస్తుంది అని ముస్తాబాద్ ఎస్ ఐ శేఖర్ రెడ్డి అన్నారు గత 15 రోజులు గా పోతుగల్ యువకుల ఆధ్వర్యంలోమండల స్తాయిలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిధులుగా హాజరయారు. విజేత గా నిలిచిన బ్రదర్స్ టీం కు రు 13000 వేల నగదు తో పాటు ట్రోపిని , రన్నర్ గా నిలిచిన గన్నేవారి పల్లి టీం కు రు 7000 వేల నగదు తో పాటు ట్రోపి అందచేసి క్రీడాకారులను అభినందించారు. ఈ పోటీలో బ్రదర్స్ జట్టు ప్రథమ స్థానం, గన్నేవారి పల్లి జట్టు ద్వితీయ స్థానం సాధించడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. పలువురు క్రీడాకారులు తమ ప్రతిభతో మెడల్స్ రాబట్టు కోవడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన క్రికెట్ క్రీడాకారులకు మ్యాన్ ఆఫ్ ద సిరీస్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ బహుమతులనుఅందచేసారుక్రికెట్ పోటీలను నిర్వహించిన పోతుగల్ యువతను, సహకరించిన ప్రతీ ఒక్కరినీ ఆయన అభినందించారు విజేత గా నిలిచిన బ్రదర్స్ క్లబ్ వచ్చిన నగదు లో పోతుగల్ గ్రామంలో గ్రామానికి చెందిన మాండజు శ్రీజ కు రు 5000 వేల నగదును ఎస్ ఐ చేతుల మీదుగా అందచేసి వారి మానవత్వం ను చాటుకున్నారు.ఇదే స్ఫూర్తి తో టోర్నమెంట్ కు ముఖ్య అతిధిగా వచ్చేసిన నామపూర్ కాంగ్రెస్ నాయకులు ఉచిడి బాల్ రెడ్డి శ్రీజ కు రు.2000 అందచేసారు.ఈ కార్యక్రమంలోక్రీడా నిర్వాహకులు కిట్టు సాయి, రాకేష్, అభి, సుజిత్ ముఖ్య అతిథులుగా కోలా కృష్ణ గజ్జల రాజు, గాడిచర్ల శ్రీనివాస్ ఉచిడి బాల్ రెడ్డి భాను, నాని, తిరుపతి మహేష్ వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం లో వ్యక్తి అదృశ్యం ... ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి..



**జ్యోతి నగర్ జూన్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్ టి పి స ప్లాంట్ లో లెబర్ గా పనిచేసే అట్లా శ్రీనివాస్, (39 ) లక్ష్మీపురం లోని తన నివాసం నుంచి గత నెల 31నా రోజున డ్యూటీ కి వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో నుండి వెళ్ళిపోయినాడు ఇప్పటివరకు తిరిగి రాలేదని భార్య అట్లా రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ తిరుపతి మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరికైనా ఇట్టి వ్యక్తి యొక్క ఆచూకీ తెలిసిన యెడల సిఐ రామగుండం 8712656524, ఎస్సై ఎన్ టి పి సి 8712656526 ఫోన్ నెంబర్లకు సమాచారం అందించగలరు.

# క్రమం తప్పని వైద్య సేవలు చారిత్రాత్మకం





**- వైరా పట్టణ ప్రముఖులు చింతనిప్పు వెంకటయ్య**
**- విద్య వైద్య రంగాల్లో సమూల మార్పులు అవసరం:- బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు**

**ఖమ్మం/ వైరా జూన్ 16 (అక్షరంన్యూస్) వైరా:** బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో 108 నెలల నుంచి క్రమం తప్పని వైద్య సేవలు అందించడం చారిత్రాత్మకమైన కృషి అని వైరా ప్రముఖులు చింతనిప్పు వెంకటయ్య అన్నారు, ప్రతి నెల మూడవ ఆదివారం వైరా సిపిఎం కార్యాలయం లో బోడేపూడి కళానిలయం వైద్య శిబిరం గత 108 నెలల నుంచి క్రమం తప్పకుండా నిరంతరం గా నిర్వహించడం జరుగుతుంది, ఆదివారం ఖమ్మం ప్రముఖ వైద్యులు చీకటి భారవి, పిల్లలు మర్రి సుబ్బారావు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వైరా ప్రముఖులు చింతనిప్పు (నాగార్జున) వెంకటయ్య, బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఆధునిక యుగంలో ప్రజలు అనేక రకాల వ్యాధులకు గురి అవుతున్నారు అని క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆహార అలవాట్లు మార్చుకోవాలి అని సూచించారు, డాక్టర్ల బృందం క్రమం తప్పకుండా వైద్య శిబిరం కు హాజరు కావడం వల్ల బోడేపూడి వైద్య శిబిరం లో రెండు రాష్ట్రాల నుంచి ప్రజలు సేవలు పొందటం జరుగుతుంది అని అన్నారు.

విద్య వైద్య రంగాల్లో సమూల మార్పులు రావాలి అని అన్నారు, వైద్యం భరించలేని ఖరీదు కావడం తో ప్రజలు సకాలంలో వైద్యం పొందలేని పరిస్థితి నెలకొంది అని అన్నారు ఈ కార్యక్రమంలో పాపినేని రమేష్ ,సుంకర సుధాకర్,తోట నాగేశ్వరరావు మాజీ ఎంపిపి బొంతు సమత, గుడిమెట్ల రజిత, మాదినేని రజినీ,గుడిమెట్ల మోహన్ రావు,అనుమోలు రామారావు, పాసంగులపాటి చలపతిరావు,కంభంపాటి సత్యనారాయణ,అయిలూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్...



**- దుర్గుణాలను వీడి,సన్మార్గంలో నడుద్దాం..**
**- ఇబ్రహీం త్యాగనిరతిని స్ఫూర్తిగా తీసుకుందాం..**
**- స్వార్థాన్ని వదలి మానవత్వంతో బతుకుదాం..**
**- ముస్లిం సోదరసోదరీ మణులందరికీ**
**- బక్రీద్ శుభా కాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు**

**ఖమ్మం /తల్లాడ జూన్ 16 (అక్షరంన్యూస్):** త్యాగం, క్షమ, ధర్మం, నిబద్ధతకు ప్రతీకగా భావించే బక్రీద్ ( ఈద్ ఉల్ అద్హా ) పండుగని అత్యంత భక్తి శ్రద్ధలు, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆకాం క్షించారు. .పవిత్ర బక్రీద్ పండుగను పురస్కరించుకుని ఆయన ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఆదివారం ఒక ప్రకటనలో పండుగ శు భాకాంక్షలు తెలిపారు. స్వార్థం, అసూయ, రాగ ద్వేషాలు వదిలేసి, మానవత్వాన్ని ఎదజల్లడమే బక్రీద్ పండుగ ఉద్దేశాలని అన్నారు.ఈ పండగ దయాగుణాన్ని, దాన గుణాన్ని చాటిచెబుతూ ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. అల్లా ఆశీస్సులతో కుటుంబాల్లోని కలతలు, కష్టాలు, నష్టాలు తొలగిపోయి సుఖవంతమైన జీవితాన్ని గడపాలని అన్నారు. జాతి ,మత ,బీద గొప్ప అనే బేధాలను విడనాడి, ప్రేమానురాగాలను పెంపొందించి, ఆత్మీయతకు, ఆదరణకు ప్రతీకగా నిలిచేదే బక్రీద్ పండుగ అన్నారు. సమాజాన్ని సన్మార్గంలో నడిపించడం కోసం , నమ్మిన సిద్ధాంతాల కోసం కన్న పేగు బంధాన్ని సైతం బలిచ్చేందుకు సిద్ధమైన అబ్రత్ ఇబ్రహీం త్యాగనిరతిని స్ఫూర్తిగా తీసుకుని, సాటివారి కష్టాలను సామాజికంగా పంచుకుందా మని నామ అన్నారు. సమిష్టిగా ఒకరినొకరు సహకరించు కుందామని అన్నారు. ఎంతో విశిష్టత ఉన్న
ఈ పండుగ మానవాళిలో ఎంతో ఐక్యతను నింపుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈర్ష్యాద్వేషాలు విడనాడి, శాంతి సామరస్యం ,స్నేహం, ప్రేమతో ఒకరినొకరు జీవిద్దామని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# మతసామరస్యాన్ని కాపాడుతూ ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలి

**- జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.16 /అక్షరం న్యూస్:** నేడు బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బక్రీద్ పండుగను జిల్లా ప్రజలంతా సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పండుగ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మసీదులు, దర్గాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసారు. బందోబస్త్ విధులకు హాజరయ్యే అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా గత 15 రోజులుగా 07 చెక్పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాల తనిఖీలు చేపట్టి ఆవుల అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ఆకస్మిక తనిఖీలను నిర్వర్తిస్తూ అక్రమ రవాణా జరగకుండా నివారిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్టు పేర్కొన్నారు.

జిల్లాలోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది మొత్తం బక్రీద్ బందోబస్తులో పాల్గొంటారని , మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా సామాజిక మాధ్యమాలలో వచ్చే వదంతులను ప్రజలు నమ్మకూడదని సూచించారు. ముందుగా ఎటువంటి సమాచారం తెలిసినా డయల్ - 100కు ఫోన్ చేసి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లలో తెలియజేయాలని కోరారు. ఎవరైనా మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తే వారిపై చట్టం పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మానవత్వం చాటుకున్న భద్రాద్రి జిల్లా నూతన కలెక్టర్..





**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 16/ అక్షరం న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శనం అనంతరం తిరిగి వెళుచుండగా లక్ష్మం పురం క్రాస్ రోడ్ మరియు సారపాక మధ్యలో రోడ్ యాక్సిడెంట్ జరగగా ఆయన మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి క్షతగాత్రులను స్వయాన ఆయనే వారికి వెంటనే సహాయం అందజేసి అందుబాటులో అంబులెన్స్ లేకపోతే తాను ప్రయాణం చేసే వెహికల్ లో క్షతగాత్రులను ఎక్కించి భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరెంట్ కి ఫోన్ చేసి వారిని ఆసుపత్రికి పంపించినారు. డ్యూటీలో జాయిన్ అయిన రోజే ప్రజలపై తమ బాధ్యతను ఈ విధంగా తెలియజేసిన కలెక్టర్ ని పలువురు కొనియాడుతున్నారు.

# కావాలనే మాపై అక్రమంగా కేసులు నమోదు

**- పెద్దగొట్టిముక్కుల మామిడి నర్సారెడ్డి, సత్తిరెడ్డి...**
**- ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి విన్నవించినట్లు వెల్లడి...**



**మెదక్ బ్యూరో శివ్వంపేట, జూన్ 16 ( అక్షరం న్యూస్ ):** ఖరీదుకు తీసుకున్న భూమిలోకి వెళ్తే అక్రమంగా మాపై ఎస్ఐ కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం అందించామని మామిడి సత్తిరెడ్డి, నర్సారెడ్డి ఆదివారం విలేఖరులకు తెలిపారు. నర్సారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెద్దగొట్టిముక్కుల గ్రామానికి చెందిన వాకిటి పెంటారెడ్డి వద్ద గ్రామ శివారులోని 2వ సీరియల్ సర్వే నెంబర్ 70ఘ 22 గుంటల భూమిని మే నేల 2022లో ఖరీదు చేసుకుని 60 రోజుల వాయిదాపై అగ్రిమెంట్ చేసుకున్నమన్నారు. డబ్బులు సర్దుబాటు కాకపోవడంతో అదే అగ్రిమెంట్ పై మేడ్చల్ జిల్లాకు చెందిన ఇతర వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చినమన్నారు. ఖరీదు చేసుకున్న భూమికి హద్దులు చేసి కడిలు పాతగా, ఇతర వ్యక్తులు అక్రమంగా భూమిలోకి ప్రవేశించి కడిలు పగలగొట్టి, చదును చేసిన పొలాన్ని ధ్వంసం చేయగా శివ్వంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డిని సంప్రదిస్తే, మాపై అక్రమంగా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మళ్ళీ అట్టి భూమిలోకి వెళ్తే మీపై రౌడీ షీట్ తెరుస్తామని బెదిరించినాడని జిల్లా ఎస్పీ, తూప్రాన్ డిఎస్పీ, సీఐకి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. చట్టానికి విరుద్ధంగా సివిల్ విషయంలో తలదూర్చి మాపై అక్రమ కేసులు నమోదు చేసిన ఎస్ఐపై న్యాయపరంగా పోరాడుతామని తెలిపారు.

## పెళ్లికి చేయూతనందించిన అంజనీపుత్ర డైరెక్టర్ కుంట కుమార్



**జ్యోతి నగర్ జూన్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** గోదావరిఖని స్టేడియం వాకర్స్ ఆధ్వర్యంలో స్టేడియంలో పనిచేసే ఇంతియాజ్ కూతురు వివాహానికి అందరూ కలిసి డబ్బులు జమ చేసి 80,000 వరకు అందజేశారు. అంజనీపుత్ర ఎస్టేట్స్ చైర్మన్ గుర్రాల శ్రీధర్ పదివేల 116 రూపాయల చెక్కును అంజనీపుత్ర డైరెక్టర్ కుంట కుమార్ చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. తన కూతురు వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన వాకర్స్ కు మరియు అంజనిపుత్ర చైర్మన్ గుర్రాల శ్రీధర్. ఎండి పిల్లి రవి. డైరెక్టర్ కుంట కుమార్ కు ఇంతియాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. అంజనీపుత్ర చైర్మన్ గుర్రాల శ్రీధర్ ద్వారా పదివేల నూట 16 రూపాయలు ఒక ఆడపిల్ల కూతురు వివాహానికి అందజేయించిన డైరెక్టర్ కుంట కుమార్ ను సామాజిక స్వచ్ఛంద సేవకులు డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మహంకాళి స్వామి పెద్దపల్ ప్రకాష్ మొండయ్య కుమార్ శ్రీనివాస్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిపై అఘాయిత్యం, హత్య, బాధాకరం

**- వలస మహిళా కార్మికులకు ప్రతేకచట్టాలు సంరక్షణ కలిపించాలి. నిందితున్ని బహిరంగంగా ఉరి తీయాలి**

**- పూసాల తిరుపతి డిమాండ్**




**జ్యోతి నగర్ జూన్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లాబి సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలోఆసిఫాబాద్ వలస కార్మికుల ఆరేండ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడి, హత్య చేసిన నిందితునికఠినంగా శిక్షించాలని బహిరంగంగా ఉరితీయాలని ఐఎన్టీయూసీ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల కార్యదర్శి పూసల తిరుపతి డిమాండ్ చేశారు. ఇకముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా చేర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకువచ్చిన చిన్నారులపై, మహిళలపై అఘాయిత్యాలు ఆగడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం ఇలాంటి సంఘటనలు ప్రతిచోట జరుగుతూనే ఉన్నాయని అన్నారు. కామంతో కళ్ళు మూసుకొని వయసుతో సంబంధం లేకుండా అత్యాచారలకు పాల్పడడమే కాకుండా హతమార్చడం బాధాకరమని అన్నారు. పక్క దేశాల చట్టాలను మన దేశంలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు చిన్నారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, చిన్నారి కుటుంబానికి రాష్ట్ర కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు స పక్షాన ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నాము అని . చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని అన్నారు.

## సౌత్ జోన్ ఖేలో ఇండియా ఉమెన్స్ వూషూ లీగ్ పోటీలలో బంగారు పథకం సాధించిన సిగిరి శ్రావ్యాంజలి




**జ్యోతి నగర్ జూన్ 16 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ఈనెల 10వ తేది నుండి 14 వ తేదీ వరకు కర్ణాటక బాగల్ కోర్టులో జరిగినటువంటి సౌత్ జోన్ ఖేలో ఇండియా ఉమెన్స్ వూషూ లీగ్ పోటీలలో గోదావరిఖని వాసి సిగిరి శ్రావ్యంజలి సాండా ఫైటింగ్ (ఫుల్ కాంటాక్ట్ ) జూనియర్ -60కేజీ విభాగం లో తెలంగాణ రాష్ట్రము తరుపున ఆడి తెలంగాణకు మొదటి బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం గోదావరిఖని మార్కండేయ కాలనీ కోచింగ్ సెంటర్ లో సిగిరి శ్రావ్యంజలి, కోచ్ కుమార్ ను రామగుండం బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి శాలువాలతో సత్కరించారు. ఖెలో ఇండియా పోటీలో తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లా తరపున మొదటిసారిగా మొదటి స్థానం (బంగారు పతకం) సాధించడం హర్షించదగ్గ విషయమని కందుల సంధ్యారాణి (బీజేపీ ఇంచార్జ్ ) తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా వుషు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.కుమార్ మరియు తల్లి దండ్రులు సిగిరి నరేష్, లావణ్య మరియు లక్ష్మి నగర్ బీజేపీ మండల అధ్యక్షులు కోడూరి రమేష్, నాయకులు పైతరీ రాజు, కందుల పోషం,బాలు తదితరులు పాల్గోన్నారు...

## బక్రీద్ పండుగ శుభాకాంక్షలు...

**- మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్**

**- త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ.**

**- అల్లా దయతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలి.**



**మెదక్ బ్యూరో, తూప్రాన్, జూన్ 16( అక్షరం న్యూస్):** ఈద్- అల్- అదా (బక్రీద్) పండుగ సందర్భంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ గారు ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు . త్యాగం, సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలన్నారు. దానధర్మాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని అన్నారు. త్యాగం, సేవకు చిహ్నంగా బక్రీద్ పండుగ నిలుస్తుంది అన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకొంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదర భావం,ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుంది అని అన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు. అల్లా దయతో తెలంగాణ రాష్ట్రం సుబిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# మతసామరస్యాన్ని కాపాడుతూ ప్రశాంత వాతావరణంలో పండుగలను నిర్వహించుకోవాలి

**- పండుగల సందర్భంగా సోషల్ మీడియాలో వచ్చే ఎలాంటి వదంతులను "(పుకార్ల)" ను నమ్మరాదు : పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.**



**జ్యోతి నగర్ జూన్ 16 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** బక్రీద్ పండుగను రామగుండం కమీషనరేట్ ప్రజలంతా సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం కమిషనరేట్ పరిధి పెద్దపల్లి మంచిర్యాల జిల్లాల ప్రజలకు రేపు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమీషనరేట్ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మసీదులు,దర్గాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బందోబస్త్ విధులకు హాజరయ్యే అధికారులకు,సిబ్బందికి దిశా నిర్దేశం చేశామన్నారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వ్యాప్తంగా గత 15 రోజులుగా చెక్పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాల తనిఖీలు చేపట్టి ఆవుల అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ఆకస్మిక తనిఖీలను నిర్వర్తిస్తూ అక్రమ రవాణా జరగకుండా నివారిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్టు తెలియజేశారు. కమీషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది మొత్తం బక్రీద్ బందోబస్తులో పాల్గొంటారని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా అభ్యంతరకర పోస్టులు వచ్చిన ప్రజలు అట్టి పోస్టులను చూసిన వెంటనే ప్రతిస్పందించకుండా, సంయమనం పాటిస్తు అట్టి పోస్టుల్లో నిజానిజాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని, సామాజిక మాధ్యమంల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని వాటిని ముందుగా ఎటువంటి సమాచారం తెలిసినా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలి అని లేదా డయల్ - 100కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను పోస్ట్ చేసిన ,ఫార్వార్డ్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్లపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ హెచ్చరించారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 16(అక్షరం న్యూస్):** భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని శ్రీకృష్ణదేవరాయ హై స్కూల్ 1994 -1995 సంవత్సరం లో 10వ తరగతి చదివిన విద్యార్థి విద్యార్థినుల ఆత్మీయ సమ్మేళనం అట్టహాసంగా జరిగినది. పూర్వ విద్యార్థులు దాదాపు 30 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన గత స్మృతులను, జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సంతోషంగా గడిపారు. నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాధర%శీ%గా ఆహ్వానించారు. ఇట్టి కార్యక్రమానికి గురువులు భగవాన్ రెడ్డి, కవితా, చక్రపాణి, బుచ్చన్న ,రవీందర్, శ్రీనివాస్, కేదారి, శివ ప్రసాద్ సార్,అశోక్, చక్రపాణి హాజరయ్యారు. వీరు మాట్లాడుతూ.. దాదాపు 30 సంవత్సరాల తర్వాత ఇంత ఆత్మీయత తో పిలిచి ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం, ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు గురువులను శాలువలతో, పూల మాలతో ఘనంగా సన్మానించి మెమొంటోల్లు, బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమానికి ఈ పాఠశాలలో చదివి విదేశాల్లో స్థిరపడిన బొజ్జపురి శ్రీత , జే. దీపిక, చల్లూరి విజయ్ తమ వంతుగా తోడ్పాటు అందించి ఇట్టి కార్యక్రమాన్ని ఘనంగా జరిగేందుకు ప్రోత్సహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇట్టి కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన గోపు భగవాన్ రెడ్డి, తుపాకుల కుమారస్వామి, గూగులోత్ శ్రీనివాస్ నాయక్, మూల రమేష్, సారబుడ్ల శ్రీనివాస్ రెడ్డి , కాలేరు పూర్ణ చందర్,వేముల రమేష్, జగన్, కొణతం హరిమూర్తి, అంచూరి శ్యాంసుందర్, అలిగి రెడ్డి మహేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, ఉడుత శ్రీను, శశికళ ,విజయ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బిడ్డకు నాన్నే మొదటి హీరో...

**- మా అనాధ వృద్ధాశ్రమంలో ఫాదర్స్ డే వేడుకలు**

**- నిర్వాహకులు మల్లు గారి నర్సయ్య గౌడ్**



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/జూన్ 16 (అక్షరం న్యూస్):** సృష్టిలో అమ్మ జన్మను ఇస్తే నాన్న జీవితాన్ని ఇస్తాడు. తప్పటడుగుల నుండి తోడై తడబాటు లేకుండా జీవిత ప్రయాణానికి దిక్సూచిగా నిలిచే వారే నాన్న. సమాజంలో సమూన్నత స్థానములో నిలవాల్సిన నాన్నలు ఆఖరి మజిలీలో ఓంటరై ఓదార్చేవారు లేక బిక్కు బిక్కు మంటూ నిరాశ నిస్పృహాల నుండి నిలువెత్తు ధైర్యాన్ని ఇస్తూ నాన్నలకే తానే నాన్నై వేలు పట్టి నడిపిస్తూ నాన్నలను మురిపింప చేస్తున్నారు. మా అనాధ వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లు గారి నర్సయ్య గౌడ్. ఫాదర్స్ డే సందర్భంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలో నాన్నలందరితో ఆనందంగా ఆత్మీయంగా నాన్నలకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్న బిడ్డల కలలు సాకారానికై అంకితమై అవిశ్రాంతంగా అనుక్షణం బిడ్డల భవితకై తపించే నాన్నలు చెర మాంకములో ఓంటారైన మాఅనాధ ఆశ్రమ నాన్నలకు నేను బిడ్డగా కాకుండా తండ్రిగా మారి వారికి ఆత్మస్థైర్యం కల్పించి అండగా నిలిచే అదృష్టం కలిగినందులకు చాలా తృప్తిగా ఉందని అన్నారు. నాన్న అనే పదంలో బలం ఉంది బాధ్యత ఉంది బరువు ఉంది అంతకన్నా గొప్పగా నమ్మకం ఉంది. బంధాల సుడిగుండంలో బాధ్యతల మరచి ప్రపంచాన్ని పరిచయం చేసిన నాన్నలను దూరం చేసుకోవద్దని మన జన్మకు కారణమై బ్రతుకు భరోసాను కల్పించిన తొలి గురువు దైవం అయిన నాన్నలను ఆశీర్వాదానికి ఎవరు దూరం కాకుండా మెదలాలి. మనదేశ కుటుంబ సంస్కృతికి సనాతన ధర్మానికి కొత్త ఊపిరిగా నేటి తరం నూతన రహదారులుగా నిలవాలని పిలుపునిచ్చారు. నాన్నలందరికీ ఫాదర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# లింగాపూర్ బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అద్వర్యంలో కొవ్వత్తుల ర్యాలీ



**జ్యోతి నగర్ జూన్ 16 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లో కాట్నపల్లి లో జరిగిన చిన్నారి అమానుష హత్య ను నిరసిస్తూ లింగాపూర్ డిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. నిందితున్ని కఠినంగా శిక్షించాలని టిఆర్ఎస్ మహిళా నేత నిమ్మరాజుల మాధవి సాగర్ డిమాండ్ చేశారు. మహిళలకు రక్షణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతుందని ఆమె విమర్శించారు. పెద్దపల్లి జిల్లా కాట్నేపల్లి లో 6 ఏండ్ల సహస్ర అనే పసి పాపను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసిన సంఘటన సభ్య సమాజం తల దించుకునేల చేసింది అని మహిళల పై జరుగుతున్నా అత్యాచారాల పై ఎన్ని చట్టాలు వచ్చిన అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్యపానం గంజాయి వంటివి వాటిని పూర్తిగా నిషేదించాలని అలాగే పోక్సో వంటి చట్టాల (వల్ల) ఎలాంటి శిక్షలు పడుతాయి అనే దాని పైన ప్రజల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మరో సారి ఇలాంటి సంఘటన జరగకుండా ఆ మానవ మృగాన్ని కటినం గా శిక్షించాలని, రైస్ మిల్లు ఓనర్ సహస్ర తల్లిదండ్రులకు కీ 20 లక్షల ఎక్స్ గ్రేసియ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ. పద్మారాజనర్స్, జి,కవిత, పవిత్ర,జి దీప, వి,సాహితీ, జి.,స్వప్న ,ఓ,మోనిక ,కే రమదేవి, ఏ,సరిత పద్మరాజు, అనూరాధ, శిల్పాని శివాని, ఆర్, రమదేవి తది తరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609